Vol : I
No : 3

21st March, 1967.
(Tuesday).
30th Phalgun 1888 S. E.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

CONTENTS

| | Pages |
|---|---|
| Member sworn | 51 |
| Announcement : | |
| re : Business of the House. | 51 |
| Business of the House. | 52 |
| Condolence motion : | |
| re: Demise of His Exalted Highness General Asif Jah Nawab Sir Mir Osman Ali Khan Bahadur the Nizam and Ex-Rajpramukh of Hyderabad. (adopted) | 53 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH AT GOVERNMENT TELUGU PRESS, AMIRPET, HYDERABAD-16.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

*Third day of the First Session of*
The Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 21st March, 1967.*

The House met at Half-Past Eight of the Clock.

[Mr. Speaker in the Chair]

MEMBERS SWORN.

Shri Gopal Reddy (Kalwakurti)

ANNOUNCEMENT

*re* : BUSINESS OF THE HOUSE

Mr. Speaker :

"I am to announce to the House the following decisions of the meeting of Leaders of Parties held on 20th March, 1967, regarding the programme to be transacted at the present meeting of the Assembly :—

| | | |
|---|---|---|
| 21-3-1967 (Tuesday) | .. | Condolence Resolution regarding the demise of H. E. H. the Nizam. |
| 22-3-1967 (Wednesday) | .. | Bakrid — Holiday |
| 23-3-1967 (Thursday) | .. | 1. Motion on Address by the Governor.<br>2. Presentation of the Budget for 1967-'68 (Vote on Account) (11 A. M.)<br>3. Motion on Address by the Governor. |
| 24-3-1967 (Friday) | .. | Motion on Address by the Governor. |
| 25-3-1967 (Saturday) | .. | Holi — Holiday. |
| 26-3-1967 (Sunday) | .. | Motion on Address by the Governor (to be concluded). |

J.—270.

| | | |
|---|---|---|
| 27-3-1967 (Monday) | .. | 1. Presentation of the Supplementary Estimates for 1966-'67.<br>2. General Discussion on the Budget (Vote on Account) for 1967-68. |
| 28-3-1967 (Tuesday) | .. | General Discussion on the Budget for 1967-68 (Vote on Account) |
| 29-3-1967 (Wednesday) | | General Discussion and Voting on the Budget for 1967-68 (Vote on Account) |
| 30-3-1967 (Thursday) | .. | 1. Discussion and Voting on Supplementary Estimates for expenditure for 1966-67.<br>2 The Andhra Pradesh Sugarcane (Regulation of Supply and Purchase) Amendmeut Bill, 1967. |
| 31-3-1967 (Friday) | | Appropriation Bills. |
| 1-4-1967 (Saturday) | .. | Discussion on the Report of the Administrative Reforms Committee. |
| 2-4-1967 (Sunday) | | Discussion on the Report of the Administrative Reforms Committee. |

## BUSINESS OF THE HOUSE

Mr. Speaker : Now, the Chief Minister will move the condolence resolution regarding the demise of H. E. H. the Nizam.

Sri Vavilala Gopalakrishnayya (Sattenepalli) :— On a point of Order, Sir, ఇప్పుడు demise విషయంలో సానుభూతి చెప్పడానికి ఎవరికీ అభ్యంతరం లేదు. కాని శాసన సభలో సభ్యుడిగా ఉండేవాళ్లకే తీర్మానం చేయడం అనేది యిదివరకు తమరు అధ్యక్షులుగా ఉండగా Ruling యిచ్చారు. ఇప్పుడు వీరు శాసనసభా సభ్యులుగా లేరు. అయితే ఒకమాట చెప్పవచ్చు. Constitution రాకపూర్వంగాని వచ్చినతరువాతగాని ఆయన రాజప్రముఖ్ గా ఉన్నారు అని. ఉండవచ్చు. గవర్నరులుపోతే వారికి తీర్మానంచేయడంకూడ ఎప్పుడూ లేదు. అట్లాంటప్పుడు యిది చేయడానికి మనకు ఎంతవరకు propriety ఉంది. I am questioning. అది చెప్పవలసిన అవసరం ఉన్నది.

ముఖ్యమంత్రి (శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి) :-నైజాంగారు దాదాపు అయిదు సంవత్సరాలు రాజప్రముఖ్ గా ఉన్నారు. అదేకాకుండా గత చరిత్రనుబట్టికూడ పెద్దలు చనిపోయినప్పుడు condolence resolution పెట్టడం సాంప్రదాయము. అందులో ముఖ్యమైన విషయం వారు రాజప్రముఖ్ గా ఉండడము అందుకని యిది గౌరవంగా ఉంటుందని సూచన చేస్తున్నాను.

Mr. Speaker :— I would request the Member not to press it.

Sri Vavilala Gopalakrishnayya :— I am not pressing it, but I want to be clear. ఇదివరకు గవర్నరులు చనిపోయినప్పుడు తీర్మానం చేయడం అవసరమా కాదా అనే question వస్తే గవర్నరుకు House చేయడం సరైనది కాదు. He is head of the State. అటువంటప్పుడు శాసనసభకు ఒక్కగానికే ఉన్నదని అనుకోకూడదని ఒకసారి చెప్పడం జరిగింది. I am not pressing but

I must have to bring to the notice of the House. శాసనసభా సభ్యుడిగా లేనటువంటి వాళ్ళకు precedent .

Mr. Speaker:— We shall strictly adhere to the conventions established in this House.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: — Resolutions అన్నీ conventions. కాని ఏ సందర్భంగా సరిపోతుంది అనేది యిదివరకు Ruling వచ్చినది. ఆ Ruling తమకు గుర్తుచేయడానికి చెప్పాను. It is left to you.

## CONDOLENCE MOTION

*re :* Demise of H. E. H. General Asif Jah Nawab Sir Mir Osman Ali Khan Bahadur, the Nizam and Ex-Rajpramukh of Hyderabad.

Sri K. Brahmananda Reddy . I beg to move :

"That this House places on record its deep sense of sorrow at the demise of His Exalted Highness General Asif Jah Nawab Sir Mir Osman Ali Khan Bahadur, the Nizam and ex-Rajpramukh of Hyderabad and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Mr. Speaker :— Motion moved.

Sri K Brahmananda Reddy .— Mr. Speaker, Sir, His Exalted Highness General Asif Jah Nawab Sir Mir Osman Ali Khan Bahadur, G. C. S. I., was born on 6th April 1886. His father, His Highness Asif Jah Nawab Mir Mahboob Ali Pasha, engaged eminent scholars in Urdu, Persian and English for education. He was the seventh King in the House of of Asif Jahs which began with Nizam-ul-Mulk, Asif Jah I, who became the first King of Hyderabad after the decline of Moghul Kingdom. His family traces its origin on the father's side to the first Khalif Abu Bakr and on the mother's side to Prophet Mohammed himself.

The Nizam ascended the throne on the 29th August, 1911, and ruled Hyderabad upto September 1948, as a Sovereign Ruler, and subsequently as the Rajpramukh of Hyderabad State upto 1956, i. e. upto the formation of linguistic States. During his long reign, His exalted Highness tried to bring the administration of the State upto modern standards and introduced many reforms which made his State a pioneer in many things He founded the Osmania University in the year 1918, which was the first University in India with an Indian language as the medium of instruction for all subjects including Science, Law, Medicine etc He established the Transulation Bureau attached to the Osmania University in which all modern scientific terms were translated to enable the University to make use of them. He took personal interest in the construction of buildings of the Osmania University which possess elments of Hindu and Muslim architecture blended with beauty and Buddhist, Jain, Chalukyan,

Bahamani and Kutub Shahi styles of architecture harmonised into one. This was a symbol to the alumuni of "Unity in diversity". Apart from the buildings of the Osmania University and the Arts College, many other buildings of this type were representative of the distinctive style of architecture and include the High Court buildings (which contain one of the biggest Saracenic arches in the world), the Osmania Hospital, the Legislative Assembly building, the State Library, the City College etc.

The Nizam took personal interest in preserving the world famous Ajanta frescoes, an achievement which ranks as one of the greatest in archaeology.

He started one of the earliest slum clearance schemes and created the City Improvement Board which transformed many slums into planned colonies, which enhanced the beauty of the City. In 1914, he constituted the Hyderabad Civil Service Cadre for recruiting youngmen by competitive examination to serve the different services in the State. Hitherto, higher posts in Government service were the preserve of the aristrocrats. With the formation of the Hyderabad Civil Service, the higher jobs became available to all sections of the people. In 1921 he took the momentous step of separating the Judiciary from the Executive. In this also he took a lead over the rest of India. In 1932, he nationalised the Road Transport and Railway system and became a pioneer in this direction. He took up many irrigation projects of which the Nizamsagar and Tungabhadra may be cited as the more important ones. To save the city of Hyderabad from floods he got two reservoirs constructed on the Musi River and its tributary Is a river which were named after him and his son as Osmansager and Himayatsagar. He also evinced keen interest in the development of industries and two of the earliest public sector undertakings in the country were the Signareni Collieries and the Nizam Sugar Factory.

H.E.H. the Nizam was deeply solicitous of the welfare of all people in his Dominion and used to say that the Muslims and the Hindus reperesented his two eyes. He kept up the tradition of the house of Asaf Jah to observe absolute impartiality in matters pertaining to religion and was well-known for his philanthrophic activity. He gave substantial contributions to a large number of educational institutions all over the country such as the Benares Hindu University, Bhandarker Institute, Shantiniketan, Aligarh Muslim Uuiversity etc. He was considered to be one of the richest men in the world, but his personal life was very simple. Instead of wasting money on the usual pleasures rulers, he spent his money of on *philanthrophic activity*. In 1954, he created the H. E. H the Nizam's Charitable Trust with the corpus of the face value of about Rs. 4.9 crores for the relief of the poor, support of religious institutions, provision of medical aid and advancement of education and any other object of public utility in India in general and of the people of former Hyerabad State in particular. The latest addition to such institutions created by this Trust is the Nizam's

Orthopaedic Hospital at Hyderabad whic is one of the few of its kind in India.

H.E H the Nizam was a poet of high order in Urdu and Persian and was also an accomplished musician.

Afer the independence of India, the Nizam also declared himself to de idependent. Though the merger of the Hyderabad State with the Indian Union was possible only after some unpleasantness, he functioned as the Rajpramukh of Hyderabad upto the date of Reorganisation of States in November 1956. While he was Rajpramukh, he functioned in the high traditions of his Office and adjusted himself freely with the changed circumstances.

In his demise India has lost a premier Prince and oldest of the former Rulers of the Princely States.

As a mark of respect to the departed Rajpramukh, the State decided to keep the offices closed on the 25th February 1967 and State mourning was observed throughout the State of Andhra Pradesh.

I offer my condolences to his successor Nawab Mukarram Jah Bahadur, the new Nizam, and his sons H.H. the Prince of Berar, Mir Himayat Ali Khan Bahadur, Azamjah, and Mir Shujaat Ali Khan Bahadur, Moazamjah, and his daughter Shahzadi Pasha and all members of his family.

అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఫార్మ్ అయిన తరువాత వారితో పర్సనల్‌గా వారుగాని, నా ప్రెడిసిసర్స్‌గాని అంత ఎక్కువ పరిచయం లేకుండినది. నేను ముఖ్యమంత్రి అయిన తరువాత ఒకసారి వారు టీకి రమ్మనమని ఆహ్వానించినారు, అంగీకరించినాము, వారు గౌరవంచేసి పంపించినారు. ఏమైనా, వారు ఆంధ్ర ప్రదేశ్ ఫార్మ్ అయిన తరువాత తమ పర్సనల్ ఎస్టేట్ విషయంలో జాగ్రత్తగా చూసుకుంటూ రాజకీయాలలోగాని, యితర కార్యక్రమాలలోగాని ఎక్కువ ప్రవేశం, జోక్యం లేకుండా వుండేవారు. నేను చదివినదానినిబట్టిచూస్తే, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ నేషనలైజ్ చేయడంలో అయితేనేమి, సెపరేషన్ ఆఫ్ జుడిషియరీ ఫ్రం ఎగ్జిక్యూటివ్ అయితేనేమి, ఇర్రిగేషన్ ప్రాజెక్ట్సు విషయంలో నైతేనేమి, ఉస్మానియా యూనివర్శిటీ వంటి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏర్పాటు చేయడంలోనైతేనేమి యిటువంటి గొప్ప కార్యాలను వారుచేశారని మనం అనుకోవలసి వస్తుంది. ఇండిపెండెన్స్ వచ్చిన తరువాత, యిక్కడ యీస్టేట్‌ను ఇండిపెండెంట్‌గా డిక్లేర్ చేయడం మనం పొరబాటు అనుకుంటున్నాం. ఏది ఏమైనా ఆ అన్‌ప్లెజెంట్ ఎపిసోడ్ యిప్పుడు మనం జ్ఞాపకం చేసుకోవలసిన అవసరం లేదు. అధ్యక్షా, తమకు తెలుసు, వారు చనిపోయిన తరువాత మరుసటిరోజున వారిని మస్జిద్‌కు తీసుకువెళ్ళడం, లక్షలాది ప్రజలు హైదరాబాద్ వాస్తవ్యులు వారి భౌతిక దేహమునకు శ్రద్ధాంజలి ఘటించడం, నేనుకూడా వారిని సమాధి చేసే సమయంలో అక్కడకు వెళ్లడం జరిగినది. వారి కోరిక

ప్రకారం మే కింగ్ కోఠీ పాలెస్ కు ఎదురుగా వారి తల్లిగారి సమాధి ప్రక్కనే వారి భౌతిక దేహమునుకూడా సమాధి చేయడం జరిగినది. ఈ హైదరాబాద్ ప్రాంతం యొక్క రాజకీయ జీవితముతో సుమారుగా 30 40, యేండ్లుగా సన్నిహితమైన సంబంధం వున్నవారు, పెద్దలలో— ప్రిన్సలీ ఆర్డరుకు చెందిన పెద్దలలో పెద్దలు చనిపోయినారు, వారు రాజ ప్రముఖ్ గావున్న విషయాన్ని జ్ఞాపకం పెట్టుకుని మన శాసనసభలో, యీ తీర్మానమును పాస్ చేసుకొనడం మంచిదనే భావంతో మేము ప్రవేశ పెట్టామని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లచ్చన్న (సోంపేట) :— అధ్యక్షా ! సభా నాయకులు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు కీర్తిశేషులైన నైజాము నవాబుగారి మరణం పట్ల ప్రకటించిన భావాలతో నేను ఏకీభవిస్తున్నాను. నాకు వారితో అంత పరిచయం లేదు. ఇక్కడ వున్న పరిపాలనా విధానాలు పత్రికా ముఖంగా తెలుసుకొనే అవకాశం తప్ప అంతకంటే అవకాశం లేదు. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఒకేఒక స్వదేశీ సంస్థానం—హైదరాబాదు సంస్థానము భారతదేశ విలీనానికి నిరాకరించిందన్న విషయం కొంత విచారకరమైన ఘట్టం అయినప్పటికీ మొత్తం మీద ప్రజా ఉద్యమాలతో ఏదో విధంగా సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకునే ప్రయత్నం చేశారు. ప్రజాస్వామ్య నిర్మాణం అయినప్పటినుంచి—రాజప్రముఖ్ గా వారు వున్ననాటి నుంచి జాతీయ ప్రభుత్వంతో సన్నిహిత సంబంధాలకు పరస్పరావకాశాలకు ప్రయత్నం చేశారనేది దరిమిలా మనకు కనబడినది. ఆయనకు వ్యక్తిగతంగా ఏ ఆదర్శమైన, అభివృద్ధికరమైన ఆలోచనలు వున్నప్పటికీ వారి పరిపాలనలో ఎవరైనా మంచి అడ్మినిస్ట్రేటరు వుంటే తెచ్చి సంస్థానమును పరిపాలనను బాగు చేయడానికి ప్రయత్నం చేశారని, తగు సర్దుబాట్లు చేసుకోవాలని ఒక పద్ధతిలో పరిపాలన సాగించారేమోనన్నట్లు పత్రికా ముఖంగా మనకు కనబడుతున్న చరిత్ర వున్నది. సాధ్యమైనంత వరకు ప్రజలతో సన్నిహిత సంబంధం పెట్టుకొని వ్యవహారం చేద్దామనే ఒక ఆలోచన కలిగిన పరిపాలకుడుగా వారిని గురించి మనం చెప్పుకోడానికి అవకాశం వున్నది. రాజప్రముఖ్ గా వుండిన అటువంటివారు చనిపోయినందుకు యీ శాసనసభ ద్వారా సభానాయకులు ప్రవేశపెట్టిన తీర్మానమును నేను మా పార్టీ తరఫున బలపరుస్తున్నాను.

శ్రీ ఎస్. వేమయ్య (సర్వేపల్లి):— అధ్యక్షా ! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని బలపరుస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేసే విషయంలో కూడ ముఖ్యమంత్రిగారితో ఏకీభవిస్తూ— మా పార్టీ తరఫున దీనిని బలపరుస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి(అనంతపూరు):—అధ్యక్షా! ఒక్కొక్క సారి ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క దశ సమాప్తి సూచన. ఆవిధంగా మనం చూచినట్లయితే నైజాం నవాబుగారి మరణం భారతదేశంలో ఒక ప్రత్యేకమైన చరిత్ర ఘట్టానికి అంతము

అనుకోడానికి వీలున్నది. చరిత్రలో కొన్ని కొన్ని సంఘాలు పుట్టుతూ వస్తున్నవి. వాటిపనులు పూర్తి అయిన తరువాత వారిస్థానే నూతన సంఘాలు పుట్టడం సహజమైన పరిణామం. ఈ పరిణామం ప్రపంచం మొత్తంమీద వ 18 వ శతాబ్ది లోనో పూర్తి అయినప్పటికి వివిధ కారణాల చేత భారతదేశంలో పూర్తి కావడానికి 20 వ శతాబ్దం వరకు పట్టింది అన్న విషయం యీనాడు మనం ప్రవేశ పెట్టిన తీర్మానంలోనే మనకు ప్రస్ఫుటంగా కనిపిస్తున్న సత్యం. మన దేశంలో యీనాడు నైజాము నవాబు మరణంతో ఆ పురాతనదశ ఒకటి పూర్తి కావడానికి కారణం అయినప్పటికీ మొత్తం చరిత్రదశలో మంచిని మంచిగాను, చెడును చెడుగాను తీసుకొని చూచి మంచిని తీసుకొని, చెడును విసర్జించడం ప్రతి నూతన సంఘానికి కూడ అత్యవసరం. పురాతన కాలానికి చెందిన ఒక ఫ్యూడల్ సిస్టం నైజాము నవాబు — ఒక సింబాలిక్ ఎక్స్‌ప్రెషనులో కనుపించినప్పటికినీ అది యిప్పటికే పూర్తి అయింది అనుకోడానికి వీలులేని పరిస్థితిలోనే వుంది. ఒక దశలో ఒక ప్రధానమైనది పూర్తి అయినా మిగిలిన రెమినెంట్స్ చాలా కనుపిస్తూ వుంటాయి. మంచి చెడులను రెండింటినీ జాగ్రత్తగా చూడాలి. ఇప్పుడు బ్రహ్మానంద రెడ్డిగారు చదివిన దానినిబట్టి ఒక దశలో ఫ్యూడల్ సిస్టం అనేది ఎంత ఘాతుకమైన సిస్టముగా మనకు కనుపించినప్పటికి దాని పరిణామాలను మనం భారతదేశంలో ఇతర ప్రిన్స్‌లీ స్టేట్స్‌వలెనో లేకపోతే అంతకంటె మించిగూడ ఇక్కడ అనుభవిస్తూ వున్నప్పటికినీ అందులో కొంత కొంత మంచి వున్నప్పుడు దానిని పసిగట్టి తీసి ఒక హిస్టారికల్ రెస్పాన్సిబిలిటీగా ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం వున్నదని అనేది వారు చదివినదానివల్ల నాకు తటాలున స్ఫురించిన విషయం. నైజాము నవాబుగారు వివిధ కారణాల వల్ల యూనివర్సిటీ ఎడ్యుకేషను మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షను వారి స్వభాషలో పెట్టి అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేశారనేది నాకు చాల అత్యుత్తమమైనదిగా కనుపిస్తోంది. దురదృష్టవశాత్తూ మనం దానిని యీనాటికి కూడ అమలు జరపలేకుండా వున్నాము. ఆ మంచిని మనం ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేయాలనేది నా ఆశ. Whatever is goo l ın the past should be immulated; whateve" ıs bad, should be elımınated. ఇది అలాంటి దశ అని నైజాము నవాబుగారి మరణం పట్ల సానుభూతి తీర్మానం పాస్ చేస్తున్న సందర్భంలో జ్ఞాపకం చేస్తున్నాను. వారిని గురించి నాకు ఎక్కువగా తెలియదు. వారి చరిత్ర నేను ఎక్కువగా చదివినదీలేదు. చారిత్రకదృష్ట్యా వచ్చిన విషయాలు తప్ప పర్సనల్‌గా నాకు ఎక్కువ తెలియదు. వారి కుటుంబానికి, వారి సహచరులకు సానుభూతి తెలియచేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా ! చరిత్రలో ఏమివున్నది పరపీడనం తప్పితే అని శ్రీ శ్రీ చెప్పారు. పరపీడనం తప్ప పరసేవ చేసిన చరిత్ర కనుపించదు. ఆ చరిత్రలో ఒక భాగంగా వున్న సంస్థానం అధిపతిగా వుండిన నైజాము మరణించారు. ఆ విధంగా గతించినవారికి మనం రెండు

కారణాలుగా సానుభూతి చెప్పవలసిన అవసరం వున్నది. ఒకటి ఫ్యూడల్ వ్యవస్థకు నామరూపాలతో వున్న మనిషి పోయారు. మరల అటువంటిది రాదు. రెండవ కారణం ప్రపంచంలో నుంచి ఒక వ్యక్తి తొలగిపోయినప్పుడు వారి కుటుంబానికి సానుభూతి చూపించడం— ఈ రెండు కారణాల వల్ల సానుభూతి చూపిస్తున్నాము. నాగిరెడ్డిగారు చెప్పినట్లు ప్రతి వ్యవస్థ కూడ గ్రహపాటునో, పొరపాటునో, తెలిసో, తెలియకో మిగిల్చిపోయిన మంచి పనులు వుంటాయి. అవి మనం అవలంబించడం చాల మంచిది. సభా నాయకులు చెప్పినట్లుగా ఆయన చాల సింపుల్ లైఫ్ గడిపారట. అది కనుక మనం, మన మంత్రులు, మనం, ప్రభుత్వం మొత్తంగా అవలంబించేటట్లయితే యీ తీర్మానం చేసినందుకు ఉపయోగపడుతుంది వారికి ఆడంబరాలు లేవని కాదు, కాని సింపుల్ లైఫ్ గడిపారు అన్నారు. నేను చూడలేదు, బ్రహ్మానందరెడ్డిగారు చూశాము అన్నారు. చూచామేమో. వారు నమాజుకు వెళ్ళేటప్పుడు మేము అప్పుడప్పుడు కారులో ఆయన ప్రపంచానికి పెద్ద ధనవంతుడుగా ఉన్నవాడు; పాదుపాగా ఉన్నవాడు. ఆయన సామాన్య జీవితం గడుపుతున్నాడంటే దానినుండి మనం నేర్చుకోవలసింది ఎంతైనావుంది. అందుకే సానుభూతి చెబుతున్నాము. మనం భాష విషయమై అమలు చేయడానికి చాలా బాధపడుతున్నాము. మనకు కొన్ని inhibitions ఉన్నాయి. ఆయనకు కొన్ని inhibitions ఉన్నాయి. వాటివల్లనే ఆయన జరిపాడన్నది నాకు తెలుసు. మనకు ఉరవాలనే కోరిక ఉంది. ఉరవకుండా ఉండాలని అనుకుంటున్నాము. దానివల్ల చిక్కులున్నాయని అనుకుంటున్నాము. ఆయన చిక్కులను అధికమించాడు. ఆ కారణాలవల్ల కాకపోయినా మనం దానిని అధిగమించి ప్రజానీకం భాషను అధికార భాషగా విద్యా భాషగా చేయగలిగితే ఆయన ఏ ప్రదిపాదిక మీద ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏర్పరిచారో అది సార్థకం అవుతుంది. మనం ప్రజాస్వామ్యంలోనికి వచ్చాం. చరిత్రలోని చెడును మరచిపోకుండా మంచిని అమలుచేసుకోవాలి. అప్పుడే ప్రజాస్వామంలో ముందడుగు వేసిన వారమవుతాము. అటువంటి వ్యవస్థలేకుండా, మరల రాకుండా మనం బద్ధకంకణులము కావాలి. ఈ తీర్మానంతో నేను ఏకీభవిస్తూ సానుభూతి తెలియచేస్తున్నాను.

شری سلطان صلاح الدین اویسی ( چارمینار ) :— جناب اسپیکر صاحب۔ کسی انسان کا پیدا ہونا اوس کی موت کی دلیل ہے۔ لیکن اس دنیا مین بعض ایسی ہستیان بھی آتی ہین جو اس دنیا میں اپنے کارناموں کے نقوش چھوڑ جاتی ہیں۔ نظام نے بھی اپنے دور مین ایسے ہی لافانی کارنامے چھوڑے ہین جسے دنیا کبھی نہین بھلا سکتی۔ انگریزوں کے غلامی کے دور مین بھی سارے ہندوستان مین ایک ہندوستانی زبان مین کہین تعلیم کا انتظام تھا تو وہ عثمانیہ یونیورسٹی تھی۔ جہاں پر اردو مڈیم کے ذریعہ تعلیم دی جاتی تھی۔ حالانکہ اوس وقت ہندوستان مین مختلف یونیورسٹیان تھین لیکن کسی یونیورسٹی مین بھی کسی ہندوستانی زبان مین تعلیم کا

انتظام نہ تھا ۔ صرف ایک عثمانیہ یونیورسٹی ہی ایسی یونیورسٹی تھی جہاں پر ایک ہندوستانی زبان مین تعلیم کا انتظام تھا ۔ اسی طرح انہون نے نظام ساگر , عثمان ساگر اور دیگر تعمیری کام جو انجام دئے تھے اون سے آج تک بھی حیدرآباد استفادہ کر رہا ہے ۔ ان کے علاوہ خود یہ ایوان جس مین ہم بیٹھے ہوئے ہین حضور نظام کی یادگار ہے ۔ یہ اسمبلی کی بلڈنگ انہی کی بنائی ہوئی ہے ۔ اون کے دور مین یہاں جس طریقہ سے ترقی ہوئی اوسکی وجہ سے حیدرآباد کو ہندوستان کے دوسرے اسٹیٹس کے مقابلہ مین ایک نمایاں مقام حاصل ہوگیا ۔ کسی شخص پر محض نواب یا راجہ ہونے کی وجہ سے برائی کا لیبل لگانا فکر کی غلطی ہے ۔ آج بھی بعض سیاسی لیڈر ایسے ہین جنہین لوگ اچھا نہیں سمجھتے ۔ ایک زمانہ آئیگا جب ان لوگوں کو بھی برا کہا جائیگا ۔ بعض ہستیاں ایسی ہین جنہین اقتدار سے ہٹنے کے بعد برا بھلا کہا گیا ۔ روس اور چین مین جو چینجیس ہوئے ہین وہ ہم سب کو معلوم ہین ۔ خود انہی کی زندگی میں اون کو برا کہا جارہا ہے , ہمین یہ غور کرنا چاہئے کہ کسی شخص نے اچھا کام کیا ہے جو شخص بھی اچھے کام کرے وہ قابل ستائش ہے ۔ خواہ وہ راجہ ہو یا نواب ہو ۔ اسکے برعکس اگر کوئی شخص خواہ وہ غریبوں کا کتنا بھی ہمدرد کیوں نہ ہو عملاً اوسنے کوئی اچھا کام نہیں کیا ہے تو اوسکی تعریف کرنا اور اوسکے کاموں پر روشنی ڈالنا بیکار ہے , حضور نظام نے پولیس ایکشن کے بعد پانچ کروڑ روپیہ کا ایک ٹرسٹ قائم کیا ۔ اس ٹرسٹ سے بلا لحاظ مذہب وملت لوگ استفادہ کررہے ہیں ۔ اس ٹرسٹ کی آمدنی سے ہندو یونیورسٹی کو بھی مدد دیجاتی ہے ۔ اور علی گڑہ مسلم یونیورسٹی کو بھی مدد دیجاتی ہے ۔ کچھ عرصہ قبل انہون نے ٹیگور میموریل فنڈ کے لئے ساڑھے تین لاکھ روپیہ دئے ۔ اون کے یہ کارنامے ایسے ہین جن کو ہم بھلا نہیں سکتے ۔ ہم متوقع ہین کہ اون کے جانشین بھی اسی طرح کارنامے انجام دینگے ۔ حضور نظام کی موت سے حیدرآباد کا ایک ناقابل تلافی نقصان ہوگیا ہے ۔ ان کے پرائیوٹ اسٹیٹ میں (۱۴) ہزار آدمی ملازم تھے ۔ ان کے رکھنے کا مقصد یہ تھا کہ حیدرآباد میں جو بیروزگاری ہے وہ دور ہو ۔ ورنہ حضور نظام کو اتنے ملازمین کی ضرورت نہیں تھی ۔ لیکن افسوس ہے کہ ان کی موت سے ان (۱۴) ہزار آدمیون کے تعلق سے نئے مسائل پیدا ہوگئے ہیں ۔ یہ لوگ اب بیروزگار ہو رہے ہیں ۔ خاص طور پر چیف منسٹر صاحب کو اس پر غور کرنا چاہئے کہ جو لوگ بیروزگار ہورہے ہیں اون کا کیا متبادل انتظام کیا جائے ۔ حضور نظام کے جانشین کو (۲۰) لاکھ روپیہ سالانہ دئے جارہے ہیں ۔ وہ تنہا ہی اسکے حقدار نہیں ہوسکتے اس رقم کے دینے کا مقصد یہ تھا کہ اون کے متعلقین ہیں اون کا پہلے خیال رکھا

جائے اور دوسروں کا بھی خیال کیا جائے ۔ اب بھی کنگ کوٹھی میں کروڑہا روپیوں کی دولت ہے ۔ اس لئے اس رقم کے دینے کا یہ مقصد نہیں کہ (۱۴) ہزار آدمیوں کو بیروزگار کردیا جائے اور صرف حضور نظام کے جانشین ہی (۲۰) لاکھ روپیوں کے حقدار ہوں ۔ اگر اون کے جانشین چاہتے ہیں کہ اپنے اسلاف کی یادگار کو قائم رکھیں تو اون کو اون کے نقش قدم پر چلنا پڑےگا ۔ اس لئے میں چیف منسٹر صاحب سے توقع کرتا ہوں کہ اون (۱۴) ہزار ملازمین صرف خاص کے تعلق سے جو بیروزگار ہورہے ہیں خصوصی توجہ دینگے ۔

انہوں نے جو ریزولیوشن پیش کیا ہے میں اوسکی پوری تائید کرتا ہوں

పి. గున్నయ్య (పాతపట్నం) :—అధ్యక్షా, సభానాయకులు చెప్పిన తీర్మానాన్ని బలపరుస్తూ వారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. నిజాంలో ఉన్న గొప్పతనం, ఘనత ఏమిటంటే కొన్ని లక్షల మంది హరిజనులను మహమ్మదీయులుగా తీసుకున్నారు; వారికి మహమ్మదీయులకు మధ్య వివాహాలు కూడా జరిపించారు. ఆయన గొప్పతనం ఎటువంటిదో తెలుస్తుంది. నైజాం పరిపాలనలో హరిజనులకు చాలా చేశారు. అందుకు వారికి ధన్యవాదాలు సమర్పిస్తున్నాను. పాకిస్తాన్, చైనాలతో యుద్ధం వచ్చినప్పుడు ఆయన ఎంతో నిధి యిచ్చారు. పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినపుడు కీర్తిశేషులైన మన ప్రియతమ నాయకులైన లాల్ బహద్దూర్ శాస్త్రిగారు రాజధాని నగరం వచ్చినప్పుడు దేశ రక్షణకొరకై 60 కోట్ల విలువైన బంగారాన్ని ఇచ్చారు. పూజ్యులు బ్రహ్మానందరెడ్డిగారు వచ్చినప్పుడు నేనుకూడా కొన్ని లక్షలు నా ఏరియాలో ప్రోగుచేసి ఇచ్చాను. 60 కోట్ల విలువైన బంగారాన్ని దేశ రక్షణకై ఇచ్చిన మహనీయులు ఆయన.

కె. బ్రహ్మానందరెడ్డి :—పొరపాటు, వెనుకనుంచి ఉన్న coins మొదలైన కొంత బంగారాన్ని Gold Bonds లో వేశారు. 60 కోట్లు కాదు; ఒక కోటికూడా కాదు.

పి. గున్నయ్య :—పేపరులో చూచింది చెప్పాను; చిన్నచదువువాణ్ని కదా !

మిస్టర్ స్పీకర్ :—60 లక్షలు ఉంటుందేమో !

పి. గున్నయ్య :—లక్షలు అనేబదులు కోట్లు అనేశాను. తప్పు మాఫీ చేయండి. ప్రజలనుంచి దేశరక్షణకు 5, 10 నయాపైసలు తీసుకునే సమయంలో ఇంత గొప్పగా దేశసౌభాగ్యానికి తోడ్పడ్డారు. ప్రపంచంలో డబ్బు గలవారిలో రెండవవాడో, మూడవవాడో ఆయన. నేను రాజధాని నగరానికి వచ్చినపుడు శుక్రవారం నాడు తన తల్లి సమాధికి వెళ్లినపుడు

వారు ఏ లాంఛనాలతో బయలుదేరేది రెండు మూడుసార్లు చూశాను. ఆయనలోని గొప్పతనం, ఘనత ప్రపంచంలోని మహారాజు లెవ్వరికి లేదని నేను అనుకుంటాను. ఇక్కడకు వచ్చిన ప్రతివారు చార్మినారును చూడాలని అంటారు. చార్మినారు, మక్కామసీదు, మ్యూజియం చూడాలని అనుకుంటున్నారు. ఆంధ్ర ప్రజలే కాక యూరపునుంచి వచ్చినవారుకూడా మ్యూజియం చూస్తున్నారు. మా ప్రియతమ నాయకులైన బ్రహ్మానందరెడ్డిగారు ఈ House ముందు యీ తీర్మానం తేవడం చాలా సంతోషం. ఈ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ వారి కుటుంబానికి సానుభూతిని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరావు (నెల్లూరు) :— అధ్యక్షా! గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు శ్రీ నైజాముగారు చేసిన విషయాలన్నీ వ్యక్తం చేశారు. అవన్నీ కూడా పొగడతగిన విషయాలే. వారిలో యింకో దృష్టి ఉంది. ఆ విషయం కూడా పొగడతగిన విషయమే అనుకుంటాను. భారత భూభాగాన్ని రెండుగా చేసి పాకిస్తాను, భారతదేశం అని చెప్పినప్పుడు మామూలుగా ముస్లిం సోదరులలో చాలమంది పాకిస్తానుకు వెళ్లారు. అటువంటి సమయంలో కూడా వారు హైదరాబాదులోనే యిక్కడనే ఉండి మనతో కలిసిపోయినారు. హైదరాబాదులోనే జీవితం మొదలుపెట్టి యిక్కడనే అంత్యము చేశారు. మామూలుగా అటువంటి జీవితాన్ని గడిపి హైదరాబాదుపైన మమత ఉన్నప్పుడు భారత భూభాగంపైన మమత ఉంది కాబట్టి దేశంమీద మమత ఉందని అనుకో వచ్చు. అందువల్ల ఆ దృష్ట్యాచూస్తే వారు గొప్పవారేమో అనిపిస్తుంది. అయితే ఆ రోజులలో అక్కడ లా అండ్ ఆర్డర్ చాలా తక్కువగా ఉంది అంటున్నారు. అయితే యీ రోజులలో కూడా లా అండ్ ఆర్డర్ యెంత మాత్రం ఉందో ప్రజాస్వామ్యంలో చెప్పలేను. నిన్న రాత్రి జనసంఘ వర్కర్సుమీద .......

*Mr. Speakar* :— Please do not enter into controversies, in a condolence motion.

*Sri A. Madhava Rao* :— I am not saying anything about it. I am not bringing any controversial matter. నేను చెప్పేది యేమిటంటే లా అండ్ ఆర్డర్ ఆ రోజులలో కూడా యిప్పటికంటే విచిత్రంగా లేదేమో దాని దృష్ట్యా చెప్పవలసిన అవసరం లేదేమోననుకుంటాను. I am only illustrating. I am not raising any controversial matter. ఆ రోజులలో ఉన్నటువంటి లా అండ్ ఆర్డర్ కూడా ఈ రోజులలో వ్యక్తీకరించి చూసినప్పుడు ఆ రోజులలో యిట్లనే ఉండేమో దాని దృష్ట్యా అనవలసిన అవసరంలేదు. ఆ దృష్ట్యా చూస్తే నైజాముగారు కూడా చాలా గొప్పవారని ఆలోచించవలసి ఉంటుంది. వారికి మా పార్టీ తరఫున సంతాపాన్ని వ్యక్తంచేస్తూ వారి కుటుంబానికి ఈ సభవారి సంతాపాన్ని తెలుపవలసినదిగా కోరుతున్నాను.

రెవిన్యూమంత్రి (శ్రీ వి. బి. రాజు) :— అధ్యక్షా! నిజాం రాజప్రముఖుగా ఉన్నప్పుడు 1950వ సంవత్సరం జూన్ నెల 10 వ తేదీన ప్రజాప్రభుత్వంలో చేరిన

నలుగురు ప్రజా ప్రతినిధులలో నేను ఒకడనుగా ఉండడానికి అవకాశం దొరికింది. ఈ సభలో ఉన్న పెద్దలలో అందరికంటె కొద్దిగా నాకు అవకాశం దొరికింది నైజాముతో పరిచయము. నిజాం పరిపాలనచేసిన కాలం ఆ అధ్యాయం, ఆ సమయం యిప్పుడు జ్ఞాపకం చేసుకోవడం కొంత అవసరం కూడా. ఎందు కంటె మనం ఒక కంటిన్యూయింగ్, సివిలైజేషనులో ఉన్నాము. అందుచేత మన జీవితకాలంలోనే జరిగిన చరిత్ర కొద్దిగా జ్ఞాపకం చేసుకోవడంలో అప్పటి మంచికి చెడుకు నైజాము యెంతకారణం అయినాడో తెలుసుకుంటే ఆ తప్పులు మనం కూడా చేయకుండా ఉండడానికి ఉపయోగపడుతాయి. రెండు అధ్యాయ ములుగా భాగించవచ్చు. నవీన హైదరాబాదు విషయంలో 1946 దగ్గర నుంచి 1956 వరకు, 1956 నుంచి 1966 వరకు రెండు డికేడ్సు. నైజాము యొక్క కాలంలో బ్రిటిషువారిని ప్రతిఘటించాడు అనే విషయం చరిత్రలోనే స్పష్టమైన విషయం. బ్రిటిషు సామ్రాజ్యాన్ని ప్రతిఘటించడంలో దేశీయ రాజుగా దేశీయ పరిపాలకుడుగా బ్రిటిషువారియొక్క పరిపాలనలో తనకు అనుకూలంగా అంతంచేయడం జరిగితే ఒప్పుకొనేవాడు. దానికోసం సర్వవిధాలా ప్రయత్నం చేశాడు. అంతవరకు హిందూ ముస్లిం భేదం లేకుండా సహకారం పొందడానికి ప్రయత్నం చేశారు. 1920 లో బ్రిటిషువారు నిజామును నమ్మక తమకు అను కూలంగా ఉండే వ్యక్తిని ప్రధానమంత్రిగా పెట్టి పరిపాలనలో మార్పు తీసుకు రావాలని బలవంతపెడితే సర్ అలీ యిమాంను మొట్టమొదటిసారిగా రప్పించు కోగలిగాడు 1920లో. అంటే 47 సంవత్సరాల క్రిందట. కాని నిజాముకు యెటువంటి ప్రతిష్ఠ ఉండేదంటే He was the opposition leader to his Prime Minister. ఇది ఒక చారిత్రక విషయం. యెవరైనా బ్రిటిషువారి యేజెంటుకు బ్రిటిషు ప్రతినిధికి అనుకూలంగా ఉండేవారుగాని యిక్కడ బల్లపడ కుండా అతను ప్రతిఘటిస్తూ ఉండేవారు. అదే విధముగా మళ్లా యింకో ఘట్టం జరిగింది. 1946 లో సర్ మీర్జా యిస్మాయిల్ యొక్క అపాయింటు మెంటు. అప్పటికి భారతదేశంలో పెద్ద మార్పులు వస్తున్నాయి. బ్రిటిషువారు యీ దేశాన్ని వదిలి పోయేటటువంటి కొంత వాతావరణం కనిపిస్తూ వచ్చింది. అప్పుడు భారతదేశంలో మత కలుషితం వచ్చింది. ముస్లింలీగు మత ప్రచారం, హిందూ ముస్లిం భేదాలు తీసుకురావటం జరిగింది. పాకిస్తాను విభజనకొరకు వచ్చింది. జిన్నా యిక్కడికి వచ్చారు. సర్ మీర్జా యిస్మాయిల్‌ను మీరు తీసుకొనవద్దు, ముస్లింలీగుకు విరుద్ధముగా పని చేస్తాడు కనుక ఆపవలసినది, ఆతనికి అపాయింటుమెంటు క్యాన్సిలు చేయవలసినదని ఒత్తిడి చేశాడు. నిజాం జిన్నాను ధిక్కరించాడు. ఎందుకు చెబుతున్నానంటే యీ విషయం. నిజాము దగ్గర పెద్ద పట్టుదల, దూరదృష్టి ఉంది. స్వార్థం విషయం అట్లా ఉంచండి. మత పక్షపాతంతో జరిగిన రాజకీయాలు ప్రక్కకు ఉంచి వ్యక్తిగా పట్టు దలతో నిర్ణయం తీసుకోగలిగాడు. ఆ నిర్ణయం కాపాడుకోగలిగేవాడు. [illegible] He survived all changes–యెన్ని మార్పులు వచ్చినా బ్రతికాడు.

తక్కువ వారందరు పోయినారు. అతనికి సహాయం చేసినవారు గాని, పెడత్రోవను పెట్టినవారు గాని అందరూ పోయినారు. Even Laik Ali had to leave India ఖాసిం రజ్వీ వెళ్ళిపోయినాడు. కాని నిజాం సర్వైవ్ అయినాడు. అతనిలో రాజకీయ దూరదృష్టి ఉంది. ఇంకా చరిత్ర జ్ఞాపకం చేసుకోవాలంటే చిన్నతనంలో నిజాం అయినప్పుడు సొంతంగా అడ్మినిస్ట్రేషను నడిపాడు. చాలా గొప్ప విషయం అది. పెన్సిలు ముక్క తీసుకుని అతను ఫైల్సు మీద వ్రాసేవాడు. ప్రతి ఫైలు మీద ఆర్డర్సు వేసేవాడు, ఆయన ఆస్టిరిటీ సింప్లీహ్యాబిట్సు విషయం అందరికి తెలిసినదే. సిగరెట్టు పూర్తిగా కాల్చేవాడు కాదు. సిగరెట్టు కాల్చి మొత్తం సిగరెట్టు యెందుకు వృధాచేయాలని సగము ఆర్పి సగము కాల్చేవాడు. అంతే పరిహాసముగా తీసుకోకూడదు. యే సిగరెట్టు కాల్చేవాడు? దేశీయ సిగరెట్టు, గోల్కొండ సిగరెట్టు కాల్చేవాడు. అప్పుడు మూడు హైదరాబాదు పైసలకు పది సిగరెట్లు వచ్చేవి. అది అందరికీ తెలుసును. ముప్పది సంవత్సరాలు ఒక షేర్వాని వేసేవాడు. షేర్వానీ చిరిగిపోతే మాసిక వేయించేవాడు. అయితే యీ సింపిల్ హ్యాబిట్సుని మైజర్లీ వేస్ గా తీసుకుంటారు అనుకోండి. అయితే కావచ్చు. కాని తన తండ్రి మహబూబల్లీ పాషా చచ్చిపోయినప్పుడు బొక్కసం ఖాళీగా ఉంచిపోయినాడు. నిజం యెంతో అబద్ధం యెంతో యిప్పటికి కూడా తెలియదు గాని 300 కోట్లరూపాయల ఆస్తి సంపాదించాడని చెబుతారు. ఎట్లా సంపాదించాడు, మంచిగా సంపాదించాడో, చెడ్డగా సంపాదించాడో అది వేరే విషయం. కాని ఒక వ్యక్తి దగ్గర యెంత శక్తి ఉందో తరువాత తెలుసుకోగలిగాం. ఈ సభా సమయాన్ని యెక్కువ తీసుకోకుండా నేను యీ సందర్భంలో కొద్దిగా చెబుతాను. నిజామును పెడత్రోవలో పెట్టింది హైదరాబాదు సంస్థానంలోని రాజకీయశక్తులు. అందులో ముఖ్యంగా ఇత్తెహాదుల ముస్లిమీన్ బహాదూరియార్ జంగు కాలంలో ఒక నినాదం బయలుదేరినది. సభవారికి యీ విషయం జ్ఞాపకం చేస్తున్నాను. నిజాం కేవలం ముస్లిం శక్తి యొక్క నమూనాయిందా. అసలు ముస్లిం శక్తే హైదరాబాదు సంస్థానాన్ని పరిపాలించాలి. నిజాం కుటుంబం కాదు పరిపాలించవలసినది. నిజాం ముస్లిం శక్తి యొక్క రిప్రజెంటేటివ్ అని నిజామునకు విరుద్ధముగా బహద్దూరియార్ జంగ్ ఇత్తెహాదుల ముస్లిమీన్ ద్వారా మూవ్మెంటు లేవదీశారు. అది నిజాం తెలుసుకొన్నాడు. దానిని అదుపులో పెట్టాలని ప్రయత్నం చేసే సమయంలో బ్రిటిషువారు వెళ్ళిపోయారు. అప్పుడు రెండు విరుద్ధ అభిప్రాయాల మధ్య చిక్కుపడి పోయినారు. అవతల ముస్లిం శక్తితో హైదరాబాదు సంస్థాన స్వతంత్రంగా ఉండాలని యిత్తెహాదుల ముస్లిమీన్ ప్రయత్నం చేయడం, అటు బ్రిటిషువారు భారతదేశంలో కాంగ్రెసు ప్రభుత్వం - ప్రజాప్రభుత్వానికి—విరుద్ధముగా కొన్ని సంస్థానాలకు బలం చేకూర్చాలని ప్రయత్నం చేయడం యీ రెండింటి మధ్య ఫిబ్రవరి 4వ తేదీన ధైర్యముచేసి ఒక మాట యిండిపెండెంట్ అని చెప్పలేదుగాని I am entitled

for independence. అని ఫర్మానా యిచ్చారు. అది చాలా చాక చక్యముగా యిచ్చారు. ఇత్తెహాదుల ముస్లిమీనను తృప్తి పరచాలి, అటు బ్రిటిషు శక్తులను తృప్తి పరచాలి, యిద్దరి చేతులలో చిక్కకుండా తాను భారతదేశంలో రాజీ పరచుకొని స్వతంత్రంగా ఉండాలనే ప్రయత్నంలో ఉన్నాడు. ఆ సమయంలో అతనికి సలహాదారు జయినియార్ జంగ్ బహదూర్. సరే, తరువాత చరిత్ర తెలిసినదే. జాగ్రత్తగా తీసుకొని వచ్చాడు, కింగ్ కోటిలో జూన్ 10వ తేదీన శ్రీ రామకృష్ణారావుగారు, నేను, శ్రీ వినాయకరావుగారు, శ్రీ పూలచంద్ గాంధీగారు మా నలుగురం ప్రమాణస్వీకారం చేయవలసివచ్చినప్పుడు అది సహించలేకపోయాడు. మేము చూశాము. అతను కుర్చీ మీదినుంచి లేవలేదు. ఓత్ చదవలేదు. మేము చదువవలసి వచ్చింది. మీకు జ్ఞాపకం చేస్తున్నాను. మేము యింటికి వచ్చిన తరువాత ప్రొటెస్టు పంపించినాము. శాసనరీత్యా రాజప్రముఖ్ అనే మాట మరచి నిరంకుశత్వం మరచిపోలేదు కనుక శాసనబద్ధంగా ఉండవలె, మాకు అవమానం జరిగింది అని ప్రజాప్రతినిధులుగా కేంద్రంలో మినిస్టర్ ఫర్ స్టేట్ శ్రీ గోపాలస్వామి అయ్యంగారికి ఉత్తరం వ్రాసినాము. వెంటనే ఆయన ఏమిచేశాడో చూడండి, ఆయనలో యెంత రెసిలియన్సు ఉందో యెంత దూర దృష్టి ఉందో చూడండి. వెంటనే భోజనానికి పిలిచాడు. పిలిచి విడివిడిగా నాతో మాట్లాడారు. ఆయన ఇంగ్లీషు బాగా మాట్లాడేవారు. "I have heard about you–Zainuddin had told me about you"—జయనుద్దీన్ అంటే జయని యార్ జంగ్ బహదూర్ జంగ్ ఆయన సలహాదారుగా ఉండేవాడు. అప్పుడు మంత్రివర్గంలో ఉన్నారు. "You must co-operate with me. I am prepared to co-operate with you." అంటే మనిషి దగ్గర యే కాలానికి యే సమయంలో యెట్లా ప్రవర్తించాలో ఆరకంగా చాకచక్యంగా ప్రవర్తించారు. ఈ సమయములో అప్పటి మత రాజకీయ విషయాలు జ్ఞాపకము చేసుకోవలసిన పనిలేదు. ఆ కాలము గడచిపోయింది. ఇత్తెహాదుల్ ముస్లిమీన్ చరిత్ర పోయింది. ఇప్పుడు మన సభలో ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సభ్యులు వున్నారు. కాని ఆ రాజకీయాలతో సంబంధం లేదని నమ్ముతున్నాను. ఆ చరిత్ర పోయినది. ప్రజారాజ్యములోకి వచ్చాము. నిజాము సంపూర్ణమైన జీవితము గడిపి వెళ్లారు. ఆయన ఆస్థి అంతా వారు కోరినట్లుగా ఉవాసీగారు చెప్పినట్లుగా ఏ వ్యక్తి కొరకు కాకుండా అది సమాజానికి ఉపయోగ పడితే నిజాము జీవితము సార్థకము అవుతుంది. ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఈ రోజున ఆలోచించలేని విషయాలు ఆయన ఆ రోజున చేశారు. చిన్న ఉద్యోగస్థులకు చప్రాసీలకు, గుమస్తాలకు వారు ఉండడానికి రు. 1–8–0, 2–0–0 ల అద్దెకు దొరికేటట్లుగా ఆ రోజులలో ఇళ్లు కట్టించగలిగారు. 40 సంవత్సరాల పూర్వము హైదరాబాదు సంస్థానము సిమెంటు రోడ్డుకు ఉపయోగించడము, Nationalisation of Transport, Low Income Group Housing Scheme, వీటన్నంటిని నిజాముగారు ఆలోచించారు. అది వేరే

పరిస్థితుల కొరకు ఆలోచించారు కాని అది ప్రజలకు ఉపయోగపడ్డది. అటువంటి మంచి పనులు కొన్ని జరిగినవి వాటిని జ్ఞాపకము చేసుకొంటూ, చేసిన చెడును మరచిపోతూ ఈ రోజున మనందరము ఏకగ్రీవముగా సానుభూతిని తెలియచేయాలని కోరుతున్నాను.

*Srimathi J. Iswari Bai (Yellareddy).*—Mr Speaker, Sir, on behalf of my party I associate myself with the sentiments expressed by the Leader of the House touching on the demise of H. E. H. Mir Osman Ali Khan Bahadur, Nizam the 7th. The Nizam was the king of the Nizam's dominions and later Rajpramukh of the erstwhile Hyderabad State. It was during the Nizam's regime that a National University called the Osmania University was established by a Charter by which Urdu, an Indian language was adopted as the medium of instruction. Even Gandhiji, the Father of the Nation and late Pandit Madan Mohan Malavya paid tributes and again it was during the late Nizam's regime that the judiciary was separated from the Executive and various other services. My sympathies to the members of the bereaved family.

*Sri M. B. Rajarao*:— Mr. Speaker, Sir, man is said to be a creature of circumstances, so also leadership is mostly a product of circumstances. In those days of feudalism man always put his faith in somebody else and depended on his leadership, guidance and help. People had only faith in the kingship and if the king was a good ruler, people were happy; if the king was bad one, people were unhappy. So, when we judge the feudalistic leadership we should always remember this fact. Now, our circumstances have changed. This is the age of reason; people are our kings. This is people's raj. So we should learn lessons from great personalities like H. E. H. the Nizam and try to do our best, to do our duty as conscientiously as those great men did. What is our duty now? Our duty is to serve our masters. If only we could draw inspiration from personalities like H. E. H. the Nizam and try to serve our masters to the best of our abilities, we should have paid great tributes to such personalities. Otherwise merely just praising them and keeping quiet is no good. We should learn from great personalities and try to emulate them and try to keep up the morals for which they fought. With these words, I support the condolence motion.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు ( విజయవాడ — వెస్టు ) :— అధ్యక్షా, ప్రపంచ చరిత్రనుచూస్తే ఒక్కొక్క దేశములో రాజకీయ, సాంఘిక, ఆర్థిక, మార్పులు తేవాలంటే ఆయా పరిస్థితులను బట్టి విప్లవాత్మకమైన విధానాలు అవలంబించినట్లు తెలుస్తున్నది. కొన్ని దేశాలలో evolutionary methods అవలంబించినట్లు తెలుస్తున్నది. మన దేశములో మహాత్మాగాంధీగారి నాయకత్వము వచ్చిన తరువాత ఏ విధానము అవలంబించబడినది అంటే revolutionary type of evolutionary method is adopted అనే దానికి ఇవాళ మనము చేస్తున్న తీర్మానమేనిదర్శనము. నిజాముగారి నుంచి పెద్దలు

గురించి, వారికి వున్న దూర దృష్టిని గురించి వి. బి. రాజుగారు చక్కగా చెప్పారు. His Exalted Highness politicalగానే కాకుండా వ్యక్తిగతముగా వున్నట్లు కన్పిస్తున్నది వారు అంత ధనవంతులైవుండి అతి బీద వాడి జీవితాన్ని గడిపారు. ఇటీవల వారు మరణశయ్యపై వుండగా వెళ్లి చూసినవారు చెప్పటము జరిగింది. ఆయన పడుకొన్న మంచము మామూలు నులక మంచము. వారు ఉపయోగించిన పరుపు dunlop పరుపు కాదు. సామాన్యమైన జంబుఖానా వేసుకొని, మా మూలుదిండు పెట్టుకొని కాలక్షేపము చేసినట్లు కన్పిస్తున్నది. ఈనాడు వున్న modern sanitary equipment కూడ వారికి లేకుండా సామాన్యమైన కమోడు ఉపయోగించారు. అంటే వ్యక్తిగతనుగా ఆయన ఎంత Exalted Highnessయో మనందరికి తెలుస్తుంది. ఈజిప్టు దేశపు ఫరూక్ రాజు పోయినపుడు ఆ దేశపు పార్లమెంటు ఇలాంటి సన్మానం చేసినదో లేదో ఎక్కడా వున్నట్లు నాకు తెలియడము లేదు అలాగే King Abdulla తన దేశము వదిలి పెట్టవలసి వచ్చినది. అలాంటి పరిస్థితి ఇక్కడ వున్న నిజాము, ఇతర రాజ ప్రముఖులకు జరగకుండా వుంది అంటే మహాత్మాగాంధిగారి non-violent revolutionary type of evolutionary methods వల్లనే జరిగినదని మనవిచేస్తున్నాను. మన సభానాయకుడు అయిన బ్రహ్మానందరెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని హృదయపూర్వకముగా బలపరుస్తూ, వారి ఆత్మకు శాంతి ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

సమాచారశాఖ మంత్రి (శ్రీ కె. లక్ష్మణబాపూజీ):— అధ్యక్షా, నవాబు ఉస్మాన్ అలీ ఖాన్‌గారి జీవితము అనేక విధాల ఆదర్శమైనదని చెప్పడానికి లేకపోలేదు. వారికి వ్యతిరేకముగా ప్రజా హక్కుల కొరకు పోరాటము చేసిన వారిలో నేను ఒకణ్ని అయితే ఆ కాలములో కూడ ప్రజలకు చేసిన మేలును ప్రశంసించవలసివుంటుంది. . కాని ప్రజలకు స్వాతంత్ర్యము కలగాలని, రాజకీయ హక్కులు కలుగాలని ప్రయత్నం కూడ చేసివుంటిమి. అట్టి పరిస్థితులలో వారి వైఖరి ప్రజలకు అనుకూలముగా లేదని మేము భావించినందున అనేక రకాలుగా పోరాటాలు సాగించడం జరిగింది. ఆ ప్రాంతాల్లో వారి వైఖరి ప్రజలకు అనుకూలంగాలేదని మేము భావించినందువల్ల అనేక పోరాటాలు సాగించటం జరిగింది. నిజాం వైఖరి సరిగా లేనందువల్లనే 1942 తరువాత ఇత్తెహాదిల్ ముస్లిం వార్కి బల కల్గిందని భావించిన వారిలో నేను ఒకడ్ని. అది మితిమీరి భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం సాగుతున్న కాలంలో నైజాం ప్రజా అభిప్రాయాన్ని స్వీకరించి భారతదేశంలో నైజాం రాజ్యాన్ని విలీనం చేయటానికి ఒప్పుకోకుండా ప్రజలకు ఇబ్బందులు కల్గుతున్న కారణంగా విప్లవ మార్గాలు అవలంబించటం అవసరమనుకొన్నాము. అది సరైనది అవునో కాదో నాకు తెలియదు కాని ఆ పరిస్థితుల్లో నైజాం అన్నిటికి

కారకులని భావించి వారిని అంతం చేయటమే సరైన మార్గం అని నైజాం రాజ్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటుచేసి భారతదేశంలో విలీనం చేయటానికి ప్రయత్నించాలని 1947 డిసెంబరు 4వ తేదీన వారిపై బాంబు వేసే కార్యక్రమం నిర్ణయించుకోవటం జరిగింది. ఆ నాడే వారు మరణించి వుంటే ఆ నాడూ నేను సంతాపం ప్రకటించేవాడ్ని, కొన్ని రకాలుగా ప్రజా సేవలో ఆదర్శవంతంగా వున్నారు కదా యని మా రాజకీయ ఉద్దేశ్యం సాధించామనే సంతృప్తి కూడా పొందేవాడ్ని. నేడు కేవలం సంతాపం మాత్రమే వెలిబుచ్చవలసి వచ్చింది. వారు పోలీసు యాక్షన్ తరువాత ఉద్దేశపూర్వకంగానో, లేక వత్తిడి మూలకంగానో లొంగి adjust అయ్యారు. ప్రజా క్షేమం కొరకు అనేక విధాల శక్తివంచన లేకుండా తోడ్పడుతూ వచ్చారు. తమ ప్రాంతం విషయంలో వారికి అపారమైన ప్రేమాభిమానాలు వుండేవి. నైజాం రాజ్యం పోయిన తరువాత వారిక్కడే వుంటారా లేదా అనే సందేహంలేదు. ఇక్కడవున్న కోట్లకొలది ఆస్తిని వదిలి ఎవరైనా పోవటం కష్టం. వారు ఇక్కడే వుండి ప్రజలకు, రాష్ట్రాభివృద్ధికి ప్రశంసనీయమైన సేవ చేశారు. వారి పై భరి ఎన్నో రకాల మాకు అసంతృప్తి కల్గించినప్పటికీ వారు ప్రజా క్షేమాన్ని గమనిస్తూ రాజ్యాన్ని కాపాడుకొంటూ వచ్చారు. వారు చేసిన పెక్కు పనులు ప్రశంసనీయమైనవే; ఆదర్శమైనవే. వారి మరణానికి సంతాపం తెలియచేసే తీర్మానంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

డాక్టర్ టి. ఎస్. మూర్తి (వరంగల్లు):—నైజాం ప్రభుత్వపు విషయంలో తెలంగాణా ప్రజలు జ్ఞాపకం చేసుకొనేది 1946 కు పూర్వం వున్న చరిత్ర. 1946 కు పూర్వం ఏవిధమైన పోరుపులు లేకుండా రాజ్యం సాగింది. ఎలా సాగిందనేది నే నిప్పుడు చెప్పదలచుకోలేదు. చాలా శాంతంగా నడిచింది. 1946 తరువాత కొన్ని శక్తుల ప్రభావానికి బందీ అయిన తరువాతనే వారు చేసిన పనులకు వ్యతిరేకంగా పోరాటం జరిగింది. ఆ పోరాటంలో చాలా మంది పాల్గొన్నారు, ఆ పోరాట పర్యవసానం మనందరకూ తెలుసు. అంతకుముందు వారు చేసిన మంచి కార్యాలు ప్రజలు ఈ రోజు వరకు ఘనంగా చెప్పుకొంటున్నారు. ఇక్కడ విద్యావంతులు చాలా తక్కువ. విద్యను బాగా ప్రచారంచేసి ఎక్కువ మంది విద్యావంతులుగ చేయటానికి ఉపాధ్యాయులకు వారు ఇచ్చిన గౌరవం, వేతనాలు అపారం పోలీసు యాక్షన్ అయిన తరువాత వచ్చిన ప్రభుత్వం తరువాత వారు తిరిగి దొడ్డిదారిని, ఈ డెమొక్రటిక్ ఎక్స్‌పెరిమెంట్‌కు వ్యతిరేకంగా ఏదైనా చేసి వుంటే ఇక్కడ కూడా ప్రశాంత పరిస్థితి వుండేది కాదేమో. కాని వారు అటువంటి వాటికి దూరంగా వుండి, భారత పౌరునిగా, వ్యక్తిగత జీవితానికి కట్టుబడి వున్న విషయం జ్ఞాపకం వుంచుకోవాలి. భారతదేశంలో అనేక చోట్ల జరుగుతున్న దుస్సంఘటనలు ఇక్కడ జరగలేదంటే ఆ ఘనత వారిదే. వారి మరణానికి నా సానుభూతి తెలియచేస్తూ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

(Sri Vasudev Krishnaji Naik in the Chair)

శ్రీ ఎస్. ప్రతాపరుద్రరాజు (నాగూర్):—అధ్యక్షా. ఈ సందర్భంలో నైజాం గురించి చాలా మంది మాట్లాడారు. 'జాతస్య మరణం ధృవం' అన్నట్లు పుట్టిన ప్రతి ప్రాణి ఎప్పుడో ఒకప్పుడు మరణించవలసిందే. కాని నైజాం మరణం అటువంటిదికాదు. రామదాస్ భక్తుని కాలం నుండి కూడా ఈ నైజాం కుటుంబం హిందు ముస్లింలను ఏకభావంతో చూస్తూ వచ్చారు. అంతేగాక వీరు చేసిన ఎన్నో ఘన కార్యాలను మనం ఈ నాటికి అనుభవంలో చూస్తున్నాము. ఈనాటికీ ఎన్నో చిహ్నాలు వారిని తలచుకొనే వారి నామాన్ని స్మరించేవి వున్నాయి. వీరి వంశం హిందూ మతం పట్ల, హిందూ దేవాలయాలపట్ల ఎంతో భక్తి విశ్వాసాలు కలవారు వాటినిబట్టి చూడగా వీరి చరిత్ర అద్భుతమైనదని మనవిచేస్తున్నాను వారి మరణానికి ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

శ్రీ సి. వి. కె. రావు (కాకినాడ):—అధ్యక్షా, సభానాయకులు ముఖ్యమంత్రిగారు ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన సానుభూతి తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. గతశాసన సభలో ఆంధ్ర, విశాలాంధ్రకు పునాది వేసినటువంటి ముఖ్యనాయకులలో ఒకరు అగు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారి మృతికి ఇచ్చటనే సానుభూతి ప్రకటించాను. అదినేను తెలుసుకొన్న విషయం. ఈ శాసనసభలో విశాలాంధ్రలో జీవించి, తెలంగాణాకు ఒకానొకప్పుడు అధిపతి అయినటువంటి నిజాం నవాబు మరణానికి సానుభూతిని ప్రకటిస్తున్నాం, మరణం ప్రతి జీవికి తప్పదు. అయితే మరణించిన వారితో ఎవ్వరూ కూడా పేచీ పడవలసిన అవసరం లేదని నా ఉద్దేశ్యం. సానుభూతిని ప్రకటించటం ప్రతిఒక్కరి విద్యుక్త ధర్మం ఇప్పుడు గతంలో జరిగినటువంటి మంచిని పురస్కరించుకొని. దానిని ముందుకు తీసుకుపోవడానికి మనం ప్రయత్నించాలి. గతంలో ఈ ప్రాంతానికి అధిపతిగా ఉండి, ఆ అధిపత్యంలో కొంత మంచిచేసినమాట వాస్తవం. అయితే, మన తగవు అంతాకూడా మనం జీవించినటువంటి కాలంలో గతంలో జరిగినటువంటి మంచిని ముందుకు తీసుకుపోవటం, గతంలో జరిగినటువంటి చెడ్డను తిరిగి ఇక్కడ ప్రతిష్టాపన కాకుండా చూడటం మనవిద్యుక్త ధర్మం, వ్యక్తులు, ప్రతి వ్యక్తికికూడా, సమాజంలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. వ్యక్తులు మరణించినప్పుడు వ్యక్తిగానే మరణించుతాడు. అయితే ఉద్యమాలు, సిద్ధాంతాలు, సూత్రాలు వీటికి మరణం అనేది సంభవించవలసి వచ్చినట్లయితే, ఉద్యమాలనుంచి, సిద్ధాంతాలనుంచి, పోరాటాలనుంచి ఉద్భవించవలసి ఉంటుంది. ఇప్పుడు మనం జీవించే కాలం ప్రజాస్వామ్యయుగం. ప్రజాస్వామ్యయుగంలో గతంలో ఉన్నటువంటి నిరంకుశత్వంగాని, సంకుచితత్వంగాని, అవలంబించ కుండా చూడాలి. నిజానికి బ్రహ్మానంద రెడ్డిగారికి నిజాం నవాబుకు ఉన్న కొన్ని సుగుణాలు ఉన్నాయేమోనని పిస్తుంది, ఒక విధమైనటువంటి సౌమ్యం ఉంది. ఆ సుగుణాలు అన్నికూడా నేటి ప్రజాస్వామ్య యుగానికి పరిపడేవి

కావు. అయితే ఇప్పుడు ఆయన తీసుకువచ్చిన సానుభూతిని తీర్మానాన్ని బలపరుస్తూ నైజాం నవాబుగారి కుటుంబానికి సాతరపుర సంతాపాన్ని ప్రకటిస్తున్నాను. ఈనాడు, ఈకాలంలో, ఈరాష్ట్రంలో అధిపతిగా ఉన్నటువంటి మన ముఖ్యమంత్రిగారు ఈకాలానికి అనుగుణ్యమైనటువంటి విధానాలు ప్రజాస్వామ్య మూల సూత్రాలు ముందుకు తీసుకుపోవడానికి కృషి చేస్తారని ఆశించటంలో పొరపాటు ఏమీలేదని భావిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఈలె వాడపల్లి (తాళ్లరేవు) :— అధ్యక్షా! మళ్లీ నైజాం ప్రభువు చనిపోవడం అనేటటువంటిది ఈ తెలంగాణానే గాకుండా ఆంధ్రదేశం అంతటికి విచారకరమైనటువంటి వార్త. మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు యూనివర్శిటీలు కట్టించటమే గాకుండా, అనేక ధర్మ సంస్థలుకూడా స్థాపించారు. కొంతమంది హిందువులను మతములో కలుపుకొన్నారని కొంతమంది చెప్పారు. అట్లా వెళ్ళడానికికూడా కొన్ని కారణాలు ఉండవచ్చు. అప్పుడు ఉండే కొంతమంది హిందువులు, ఇతర హిందువులతో బాధపడి, దేవాలయాలదగ్గరకు రానీయని పరస్థితులలో, ఆయన ఏ మసీదుకు వెళ్ళి ప్రార్థన చేసుకొంటున్నాడో, అక్కడికి వారు రావచ్చునని చెప్పారు. అట్లా కోరటంలో తప్పు ఏమీ లేదు. దానికి వాళ్లు ఇష్టపడి వెళ్లారు. అందులో తప్పు ఏమీ లేదు. హరిజనులకు ప్రత్యేకంగా దేవాలయాలు కట్టించలేదని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ప్రత్యేకంగా తెలంగాణా area లో అంటరానివాళ్ళ అభివృద్ధికోసం, ఏటా కోటి రూపాయలు sanction చేసి వారి విద్యాభివృద్ధికి, గృహ వసతికి, అస్పృశ్యతా నివారణకు పాటుపడ్డారంటే చాలా సంతోషించవలసిన విషయం. అన్ని రంగాలలోకూడా పనిచేసి, ప్రజానీకానికి ఆదర్శమైన కట్టడాలు కట్టి, విద్యాభివృద్ధికి అనేకవిధాల సహాయపడినటువంటి వారి ఆత్మకు శాంతి కలుగుగాక అని ప్రార్థన చేస్తున్నాను.

శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి (మలకపేట) :—అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు move చేసినటువంటి resolution తో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాము. ఈ సమయములో ఒకమాట జ్ఞాపకం వస్తున్నది. నేను Mayor గా ఎన్నుకోబడినప్పుడు

" حیدرآباد کی ایک بیٹی کے میئر ہونے پر حیدرآباد فخر کرتا ہے "

అన్న మాటలు జ్ఞాపకం వస్తున్నాయి. మొదట Mayor గా రాణీ కుముదినీదేవి గారిని దృష్టిలో పెట్టుకొని, నన్ను అభినందిస్తూ వారు అన్న మాటలు ఇంకా చెవుల్లో వినబడుతున్నాయి. ఇంకో ముఖ్య విషయంకూడా ఉంది, వారికంటే మొదలు జనాబ్ అలీ పాదుషా కాలంలో హైదరాబాద్ లో ఉన్న నవాబులందరూ, అట్లాగే రాజులందరూ అప్పుల్లో ఉండేవారని historical గా చదువుకొన్నాం. చూస్తున్నాంకూడా! అయితే వారు నిజాం అయిన తర్వాత, సింహాసనానికి వచ్చినతర్వాత, thrift అనేది శాంతంగా అవలంబిస్తూ, ఇంకొకరికికూడా ఉదాహరణంగా చూపారు దీన్నిబట్టి, 2, 3 families ని మీముందు పెడుతున్నాను. తమరుకూడా Hyderabad వారు కాబట్టి మీతో తెలుపుతున్నాను.

(1) నవాబ్ ఉదుద్దౌల్లా, (2) సాలార్ జంగ్ గారు. వారు Prime Minister గా ఉన్న విషయం మనకు తెలుసు. అయితే వారు చెబుతున్న మాటలుకూడా జ్ఞాపకం వస్తున్నాయి, ఈరోజు. Sri Salarjung I ఎవరు అయితే చనిపోయినారో వారు తమ కొడుకు Salarjung II ను 30 లక్షల అప్పుల్లో పెట్టి చనిపోయారని చెబుతూ ఉండేవారు. అయితే, వారు ఆ అప్పులు తీర్చటమే కుండాగా, వారు World's best collection, a single man's collection అని ఏది అయితే Museum ఉందో, అది భారతదేశంలోనే గాక, ప్రపంచం అంతాచూచి ఆనంద పడుతున్న Museum ను Salarjung గారు కట్టించి వెళ్లి పోయినారు. అంతే గాకుండా, ఏమతానికి, ఏకులానికి చెందినా, మతం, కులం దృష్టిలో పెట్టుకోకుండా, ఉస్మానియా హాస్పిటల్ కట్టించారు. ప్రజల Health Most important అని భావించి, రాజుగా తన బాధ్యతను గుర్తించి, ఉస్మానియా హాస్పిటల్ కట్టించారు. As a Mayor, as a Councillor గా నేను కూడా చూచాను. వారు కట్టించిన కాలం నాటి సిమ్మెంటు రోడ్లు, ఈ రోజుదాకా కూడా చాలా బాగా ఉన్నాయి. మీకు ఆశ్చర్యం కలుగవచ్చు. ఈ రోజుల్లో కట్టించిన సిమ్మెంటు రోడ్లు, అన్ని పగిలిపోతున్నాయి. మనం చూస్తున్నాం కూడా ! ఆ కాలంలో ప్రభుత్వపు ఖచ్చితమైన ఏర్పాట్లవల్ల, పని బాగాజరిగింది. అది ఇప్పుడు మనకు నిదర్శనంగా కనబడుతోంది ఈ సమయంలో వారి మృత్యువు ద్వారా, వారి మరణం ద్వారా 14 వేల మందికి Unemployment జరుగుతోంది. వారి వారసుడు అయిన Prince Mukarramjah ఎవరు అయితే ఉన్నారో వారిని ప్రార్థిస్తున్నాను. ఆ 14 వేల మందికి Unemployment కలుగ కుండా చూస్తారని, వీలైనంత వరకు Solve చేస్తారని, అట్లాచేస్తే వారి ఆత్మకు శాంతి కలుగు తుందని భావిస్తున్నాను. వారి ఆత్మకు శాంతికలుగ చేయాలని భగవంతుని ప్రార్థిస్తూ శలవు తీసుకొంటున్నాను.

شری ایم ۔ باگا ریڈی ( ظہیر آباد ) ۔ جناب صدر ۔ جیسے کہ ہر تصویر کے دو رخ ہوتے ہیں۔ اوسیطرح حضور نظام کی زندگی کے بھی دو رخ نظر آتے ہیں۔ ایک حضور نظام بادشاہ ۔ حکمران اور اوس سے بڑھکر ظل اللہ کی حیثیت سے اوردوسرے نظام ایک انسان کی حیثیت سے ۔ پہلے رخ سے دیکھیں ایک بادشاہ اور ایک اسٹیٹ کے فرمانروا کی حیثیت سے تو انکے اس شاہی ادارہ کی مخالفت کی وجہ سے هزاروں لوگ حضور نظام کے مخالف نظر آتے ہیں۔ لیکن جب ہم حضور نظام کو ایک انسان کی حیثیت سے دیکھنا چاہیں تو وہ دنیا کے متمول ترین شخصیت ہوتے ہوئے بھی انتہائی سادہ زندگی گزرتے تھے ۔ انکے دور حکومت کے کارناموں کو دیکھیں تو ان کی زندگی کا سب سے بڑا کارنامہ عثمانیہ یونیورسٹی کا قیام اور اردو زبان میں اعلی ٹکنیکل اور سائینسی تعلیم کا رواج ہے۔ پھر اسکے ساتھ ساتھ ٹکنیکل قانون سائینسی کتب کا اردو زبان ۔ لوکل زبان ۔ میں ترجمہ اور دارالترجمہ کا قیام ہے۔ کروڑوں

روپیہ خرچ کر کے یہاں کی مقامی زبان کو ذریعہ تعلیم بنانے کی انہوں نے کوشش کی ۔ یہی وجہ ہے کہ ہندی کی مخالفت میں جب پورے ساوتھ مین ایجیٹیشن ہوا تو سابق ریاست حیدرآباد کے علاقوں مین جہاں پر اردو اچھی طرح بولی اور سمجھی جاتی تھی اردو اور ہندی مین کوئی فرق نہ ہونے کی وجہ سے ( تمام لوگ اس سے واقف ہیں ) ہندی کے خلاف اس علاقہ میں کوئی ایجیٹیشن نہیں ہوا ۔ یہ حضور نظام کا اوس زمانہ کا بڑا کارنامہ تھا ۔

اسکے ساتھ ساتھ حضور نظام نے اپنے دور میں کافی بڑے بڑے پراجکٹس بنوائے نظام ساگر ۔ عثمان ساگر اور حمایت ساگر وغیرہ اور بڑے بڑے بلڈنگس جیسے عثمانیہ یونیورسٹی ۔ عثمانیہ ھاسپٹل ۔ ھائیکورٹ وغیرہ ۔ اسکے علاوہ انڈسٹریز اور کارخانوں میں عثمان شاھی ملز ۔ آعظم جاھی ملز بھی انکے زمانہ مین قائم ہوئے ۔

اس لحاظ سے ان کی شخصیت کے مختلف پہلوؤں کو دیکھیں تو ملوم ہو گا کہ وہ نہ صرف ایک سیاست دان بلکہ وہ ایک فلسفی اوربایہ کے شاعر اور ادیب تھے ۔ اور اس سے بڑھکر وہ ایک علم پرور شخصیت تھے ۔ وہ ایک خوددار اور باوقار شخصیت رکھتے تھے ۔ ان کی شاعری بھی اعلی پایہ کی تھی ۔ جب انہوں نے کہا

سلاطین سلف سب ہوگئے نذر اجل عثمان

مسلمانوں کا تیری سلطنت سے ہے نشان باقی

تو اس وقت کے فرقہ پرست اداروں کو یہ بات بری معلوم ہوئی جیسا کہ ابھی راجو صاحب نے فرمایا اس وقت جو سیاسی ادارے ابھر رہے تھے جو اس چیز کو برا سمجھ رہے تھے ۔ انہوں نے اس شعر کو بدل کر یہ کہا ۔

سلاطین سلف سب ہوگئے نذر اجل عثمان

مسلمانوں سے تیری سلطنت کا ہے نشان باقی

آج حضور نظام کی کے انتقال کی وجہ سے دو سو سالہ آصفجاھی سلطنت ختم ہوچکی ہے حضور نظام نے اپنی زندگی میں کئی اونچ نیچ دیکھے ۔ وہ خود مختار حاکم رہے ۔ پھر راج پرمکھ کی حیثیت سے رہے اور اسکے بعد ایک عام انسان کی حیثیت سے رہے ۔ ان کے انتقال پر ملال پر عالیجناب چیف منسٹر صاحب نے جو تعزیتی قرارداد پیش کی ہے میں اس کی تائید کرتے ہوئے اپنی تقریر ختم کرتا ہوں ۔

Mrs. M. Godfrey (Nominated):— Mr. Speaker, Sir, H. E. H. Nizam of Hyderabad besides possessing all the good qualities already enumerated by our leader had an insight of human nature. I had the proud privilege of having met him on several occasions and found him to be a wise and learned man. He had won the love of all people as was clearly seen by the crowds, who patiently waited in long queues to have a last glimpse of our ex-ruler.

I, on behalf of Anglo-Indians of Andhra Pradesh, offer heartfelt condolences to the bereaved family and pray that he may enjoy eternal bliss.

(Mr. Speaker in the Cheir)

شری ایم - ایم ہاشم ( آصف نگر) - عالیجناب صدر صاحب - جیسا کہ تاریخ من بعض موقعوں پر یہ کہا جاتا ہے کہ فلاں دور فلاں ڈائناسٹی کا زرین دور ( گولڈن ایج ) ہے اوسی طرح ہم فخر کےساتھ یہ کہیے سکتے ہیں کہ ایچ - ای - ایچ دی نظام کا جو پریئیڈ ہے وہ گولڈن ایج ہے - ہم تاریخ میں یہ دیکھتے ہین کہ اکثر شہنشاہ اور رولرس کسی ایک چیز پر زیادہ توجہ دیۓ ہین مگر حضور نظام نہ صرف تعلیم کے مختلف شعبوں انجنیرنگ - سائنس اور مڈیسن وغیرہ میں بلکہ ان ساری چیزوں سے ہٹ کر باوجود اسکے کہ انکا دور ایک فیوڈل ( feudal ) دور اور شخصی حکومت کا دور تھا لیکن دراصل انکے دل کو ٹٹول کر دیکھا جاۓ تو معلوم ہوتا ہے کہ ان کا دل غریبوں کے دکھ درد سے بھرا ہوا تھا جسکا ثبوت ہم نے یہ دیکھا کہ کنگ کوٹھی سے لیکر چارمینار تک لوگ رو رہے تھے - یہاں تک ہم نے دیکھا کہ جو لوگ ان کے خزانہ سے وظیفے حاصل کئے تھے وہ وظیفہ کے فارمس لا کر پھینک دۓ اور کہا کہ آج ہمارا پالنے والا ہی نہیں تو یہ فارمس اور صداقت نامہ لیکر کیا کرینگے -

انہوں نے اپنے دور میں بڑی بڑی عمارات کی تعمیر کروائی - ہائیکورٹ اور عثمانیہ ہاسپٹل وغیرہ - اور اس سے ہٹ کر باوجود اسکے کہ وہ حکومت پرنہ تھے انکا اسکے بعد کا کارنامہ نظامس آرتھوپیڈک ہاسپٹل کی تعمیر کا ہے - جو لوگ معذور ہوگئے ہیں - جنکی زندگی کی امید ختم ہوچکی ہے انہیں نظامس آرتھوپیڈک ہاسپٹل دیکھکر پھر امید بندھتی ہے - انکے مایوس دلوں مین یہ توقع پیدا ہوتی ہے کہ وہ اپنے ہاتھ پاؤں درست کر کے پھر ایک نئی زندگی کا آغاز کرسکتے ہیں -

اسکے علاوہ - اگر وہ اپنی ساری دولت کو یونہی چھوڑ جاتے تو اسپر کئی ٹیکسس لاگو ہوتے اور ان کے عزیز و اقارب جو ہزار ہا کی تعداد میں ہین پریشان ہوتے - لیکن اس کا بہتر انتظام انہوں نے یہ کیا کہ کئی ٹرسٹ بنا ۓ گئے -

جس سے نہ صرف ان کے سارے عزیز و اقارب پلتے ہیں بلکہ وہ غریب غربا بھی پرورش پاتے ہیں جنہیں وظائف جاری کئے گئے - ٹرسٹ کی رقوم ہی سے کئی بچوں کو تعلیم بھی دلوائی جاری ہے اور کئی بچے ڈاکٹرس اور انجینیرس بنے ہیں یہاں تک کہ انہیں فارن ( foreign ) بھی بھیجا گیا ہے۔ ہم عوام سے واسطہ اس لئے رکھتے ہیں کہ اس لئے اچھی طرح جاتے ہیں انہوں نے ہندو اور مسلمان کا فرق کبھی نہیں کیا - اگر ہاشم کو باہر بھیجنے کیلئے انتظام کیا گیا ہے تو راجندر کو بھی ایس دیکھی ہے۔ اس طرح - ان کی شخصی حکومت کے دور کا - انکی راج پرمکھی کے دور کا اور اس کے بعد کے دور کا جائزہ لیں تو ہر صاحب نظر اور سمجھدار آدمی یہ جان سکتا ہے کہ وہ اپنا رنگ برقرار رکھنے کے بجائے حالات زمانہ کو ملحوظ رکھتے ہوئے۔ ہر نظریہ اور غریبوں کے دکھ درد کا خیال رکھتے ہوئے آگے بڑھیں۔

اس موقع پر میں یہ بھی عرض کرنا چاہونگا کہ آج ان کے نہ رہنے کی وجہ سے تقریباً چودہ ہزار آدمیوں کے بیروزگار ہو جانے کا اندیشہ ہے۔ اس طرف ہمارے چیف منسٹر صاحب کو فوری توجہ کرنا چاہئے کیونکہ آج بھی انکے ہاں لاکھوں روپیہ وکیلوں اور عدالتوں میں کیسس پر خرچ ہونے والا ہے۔ اگر حکومت انٹروین ( intervene ) کرے تو یہی رقم ذریعہ معاش بن سکتی ہے۔

ہمارے ہردلعزیز چیف منسٹر صاحب نے جو رزولیوشن پیش کیا ہے میں اس کی مکمل تائید کرتے ہوئے اور آپکے موقع دینے پر شکریہ ادا کرتے ہوئے اپنی تقریر ختم کرتا ہوں۔

శ్రీ కె. అంజనరెడ్డి (హిందుపూర్):— అధ్యక్షా! నైజాం నవాబుగారి మరణం సందర్భంలో సభానాయకులు సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు. దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను.

చరిత్రలో ఎంతో మంది రాజ్యం చేశారు. వారు చేసిన మంచి చెడులను బట్టి వారిని అభిమానించడం జరుగుతోంది. నవాబుగారు ఎన్నో ఘన కార్యాలు చేశారు. ఎన్నో కట్టడాలు కట్టారు. మనం రోమన్ చరిత్రను చూస్తే, అక్కడి పాలకులు ఎన్నో కట్టడాలు కట్టారు; ఎంతో ఘనంగా రాజ్యం చేశారు. కాని వారు అక్కడ నిరంకుశ పాలన చేశారు. వారు ప్రజలకు మంచిచేసి వుంటే ప్రజలు శాశ్వతంగా జ్ఞాపకం వుంచుకొంటారు. అలాగే చెడుచేస్తే, దాన్నికూడా ప్రజలు శాశ్వతంగా జ్ఞాపకం వుంచుకోవడం జరుగుతుంది. నవాబుగారు ఎన్నోకార్యాలు చేశారన్నప్పటికీ, కొంత మందికి ఒక రకమైన భావంరావచ్చు. ఇంగ్లీషువారు మనదేశాన్ని పరిపాలించిన రోజుల్లో కూడా ఎన్నో కార్యాలు చేశారని మనకు తెలుసు. అంత మాత్రం చేత వారిపై సానుభూతి వుండదనికాదు. నవాబుగారు ఈ గడ్డమీదనే పుట్టి, గడ్డమీదనే పెరిగి హైదరాబాదు నవాబుగా వుండి ఎన్నో

కార్యాలు చేశారు. ఇంతకు ముందు కొందరు వక్తలు చెప్పినట్లు, నవాబుగారి జీవితంలో సింప్లిసిటీ (Simplicity) అనేది చెప్పుకోతగ్గది. దాన్ని వారు ఆధ్యాత్మిక దృష్టితో అవలంబించారు. పిసినారి తనంతో చేసింది కాదు. వారు చేసిన మంచిని ప్రజలు గుర్తించారు. నగరంలో ఎన్నో మంచి కార్యాలు జరిగాయంటే, వాటిని వారు స్వార్థంతో చేసినా, వ్యక్తిగతమైన కారణాలతో చేసినా, వారు మామూలు ప్రజలకు, గ్రామ ప్రజలకు ఎంతవరకూ మేలుచేశారు ; ప్రజారంజకంగా పరిపాలన సాగించారు అనేదానిమీద వారి గౌరవం ఆధారపడి వుంటుంది. స్వరాజ్యం వచ్చిన తరువాతకూడా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడక ముందు పరిస్థితిచూస్తే కొంత బాధాకరంగా వున్నప్పటికీ, వారుకూడా మనలో ఒకరుగా వుండి, హైద్రాబాదు సంస్థానాధిపతులుగా వున్నవారు గనుక, వారు చేసిన మంచిని తలచుకుంటూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపవలసిందిగాకోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఎ. రామచంద్రారెడ్డి (మెదక్) :— అధ్యక్షా ! నైజాంగారు ఈ రోజు భౌతికంగా మనలో లేకపోయినా, భౌతికంగా మనలను వదలి పంచభూతాల్లో కలిసినాకూడా వారి స్మృతి ప్రజల హృదయాల్లో హత్తుకుపోయింది. తెలుగులో ఒక సామెత వుంది— ఒక వ్యక్తి బ్రతికిన బ్రతుకు వారు చనిపోయినప్పుడు కనబడుతుందని. అదే విధంగా నైజాం మరణించిన సమయంలో లక్షలాది ప్రజలు వారి అంతిమ యాత్రలో పాల్గొని, విలపిస్తూ సమాధి వరకూ వెళ్లారంటే వారెంతటి ప్రజారంజకులో మనం అర్థం చేసుకోవచ్చు. నైజాంగారు భౌతికంగా చనిపోయినా, వారు కట్టించిన కట్టడాలవల్లనైతేనేమి, త్రవ్వించిన చెరువులవల్లనైతేనేమి నెలకొల్పిన విద్యా సంస్థలు, ఇతర ప్రజారంజక కార్యాలవల్లనైతేనేమి ప్రజల మనస్సుల్లో, ముఖ్యంగా హైద్రాబాదు నగరవాసుల హృదయాల్లో ఎప్పటికీ సజీవులై వుంటారు. కొంతమంది సభ్యులు నైజాంగారి పాలనలో లోటుపాట్లను గురించి ప్రస్తావించారు. నిజాం పరిపాలనలో కొన్ని లోటుపాట్లు వుంటే వుండవచ్చు. కాని వాటిని మనం ఈ రోజు కొలతబద్దతో కొలవకూడదు. ఈ రోజుల్లో వుండే పరిస్థితులదృష్ట్యా ఆలోచించి, వాటిని చిన్నవిగా మనం పరిగణించాలి. ఆ రోజుల్లో వారు సాగించిన ప్రజాకార్యాలు, ఈ రోజు చాలా ప్రభుత్వాలు చేయలేని కార్యాలు 40 ఏళ్లనాడు నైజాంగారు సాగించి విజయం సాధించారంటే అది మనం అంతాకూడా గమనించవలసిన విషయం.

నిజాం గారి మృతి సందర్భంలో సభానాయకులైన ముఖ్యమంత్రిగారు ఈ సానుభూతి తీర్మానం ప్రవేశపెట్టడం ఎంతో హర్షించదగిన విషయం. నైజాం గారి కుటుంబానికి నా సానుభూతిని ఈ సభద్వారా తెలుపుకుంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :- అధ్యక్షా ! మన ముఖ్యమంత్రిగారు నైజాము మరణానికి సంతాపాన్ని తెలియచేస్తూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తూ ఒకటి, రెండు విషయాలు మాత్రం చెప్పదలచుకున్నాను. ముఖ్యంగా

ముఖ్యమంత్రిగారు చెప్పిన వివరాలు ఆ తరువాత యితర గౌరవసభ్యులు చెప్పిన వివరాలుబట్టిచూస్తే ఆయన ఒక మహత్తరమైనటువంటి వ్యక్తిగా కన్పిస్తున్నారు. ఎందుకంటే ఆయన మహారాజుగా పుట్టి సాధారణమైన పేదవాడుగా జీవితము సాగించారు. ఇది ఒక అసాధారణమైనటువంటి విషయం. కాని మహాత్మా గాంధీగారు ధనవంతుడుగా వుండడం తప్పులేదని పలుమార్లు చెప్పారు. కాని ఆయన ఆ ధనానికి ధర్మకర్తగా వుండాలని చెప్పారు. బహుశా ఆయన మహారాజుగా పుట్టాడు అన్నది నేరం అయితే కావచ్చును కొంత మంది దృష్టిలో. కాని ఆయన కొనసాగించిన పరిపాలనా విధానాన్ని చూసినప్పుడు ఆయన ఒక అభ్యుదయవాదిగానే తన కార్యక్రమాలను కొనసాగించారన్నది మన హైదరాబాదు నగరాన్ని చూస్తే మనకు చాలా స్పష్టంగా గోచరిస్తుంది. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు చెప్పిన వివరాలు చూస్తే నైజాం విద్యారంగంలో ఎంతముందుకు వెళ్ళింది, మనం ఎంత వెనుకకు వెళ్ళింది చాలా స్పష్టంగా తెలుస్తుంది. ఒక విద్యారంగంలోనే కాదు వైద్యరంగంలో కూడా చాలా వెనుకకు వెళ్ళినట్లుగా కన్పిస్తుంది. పోతే పరిశ్రమల విషయంలో మనం స్వాతంత్ర్యాన్ని సంపాదించిన తరువాత, ఎంతో అనుభవాన్ని గడించిన తరువాత public sector లో పరిశ్రమలు స్థాపించాలన్న విషయాన్ని ఆయన ఒక రాజుగానే వుండి పరిశ్రమలన్నిటిని పబ్లిక్ సెక్టరులో స్థాపించడం కోసం కృషిచేశారన్నది యీ వేళ మన ముందు వున్నటువంటి సంస్థలన్నీ చూస్తే దానికి నిదర్శనం. అంతేకాదు ఈవేళ పెద్దపెద్ద బస్తీలకు చూస్తే త్రాగడానికి నీరులేక బాధలు పడుతున్న సందార్భాలు అనేకం వున్నాయి. ముఖ్యంగా మద్రాసు నగరంలో బ్రిటిషువారు కొన్ని వందల సంవత్సరాలు పెత్తనం చేసిన తరువాత త్రాగడానికి నీళ్లులేక కటకటలాడే పరిస్థితివుంది. ఢిల్లీలోకూడా అట్లాంటి పరిస్థితులే వున్నాయి. కాని యిక్కడ హైదరాబాదు నగరంలో ఆయనవీటి వసతులు కల్పించడంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్నారు. స్వరాజ్యం వచ్చిన తరువాత, మరల హైదరాబాదు విలీనం అయిన తరువాత, ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తరువాత, జనాభా రోజు రోజుకు పెరుగుతున్న తరువాత కూడా యీ వేళ ప్రజానీకానికి కావలసిన నిత్య జీవిత అవసరాలు తీర్చడానికి కావలసిన వసతులు అన్నీ యింత ముందుగా ఆలోచించి చేశారంటే ఆయన ఎంతో అభ్యుదయవాదీ అన్నవిషయం మనకు చాలా స్పష్టంగా కన్పిస్తుంది. అంతేకాకుండా మతములకు సంబంధించినంతవరకూ ఆయన మత దురభిమాని కాదేమోనని అనిపిస్తుంది. రాముడన్నా శివుడన్నా, విష్ణువన్నా దూరంగా వున్న మహమ్మదీయులైన వారి కుటుంబం నుండి యీ వేళ భద్రాచలంలో వున్న రామాలయానికి తలంబ్రాల బియ్యం వేగుతున్నటువంటి ఆచారాన్ని చూస్తే మతాల విషయంలో ఏ లాంటి మత పొరురస్యం పెట్టాలన్నది విషయం ఆలోచించుకోవచ్చు. ఇక్కడ మహమ్మదీయులతోపాటు హిందువులు కూడా విశేషంగా వుండడంవల్ల మత కలహాలకు తావులేకుండా ఆయన జీవితం కొనసాగించారు. పుట్టిన తరువాత చావరకు సత్య-

సాధారణమైనటువంటి విషయం. ఎవరు అయినా పుట్టిన రోజునే చావుకూడా నిర్ణయం అయివుంటుంది. ఈ సందర్భంలో ఏదో హైదరాబాదు విలీన సందర్భంలో ఒక దురదృష్టకరమైన సంఘటన జరిగిందనికాని, లేకపోతే కొన్ని ప్రాంతాల్లో అభివృద్ధి సాధించక పోయారన్న విషయం వచ్చిన, ఎంతో బ్రహ్మాండమైన చరిత్రలో ఆయన జీవిత కాలంలో ఏవో ఒకటి, రెండు చిన్నచిన్న సంఘటనలు జరిగిన వాటిని మరచిపోయి ఆయన చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గనుక ఒకసారి నెమరు వేసుకుంటే ప్రజాస్వామ్యంలో మనం అంత ముందుకు వెళ్ళలేక పోతున్నామనేటువంటి ఆలోచన కల్గుతుంది, అందువల్ల మనం వారి జీవిత కాలంలో కొనసాగించిన అభివృద్ధిని అంతా దృష్టిలో పెట్టుకుని మన ప్రజాస్వామిక వ్యవస్థలో మనం కూడా అలాంటి శీఘ్రగతిని ముందుకు వెళ్ళడానికి కావలసిన వనర్లు కల్పించుకోడానికి సంసిద్ధం కావాలి. వారుచేసిన మంచిని మనం తిరిగి కొనసాగించడం మన కర్తవ్యమని మనవి చేస్తూ వారి కుటుంబానికి సానుభూతిని అందజేస్తూ వారి ఆత్మకు శాంతిని కలుగజేయాలని పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— అధ్యక్షా ! నా ముందు మాట్లాడిన సభ్యులు ఒక వ్యక్తికి సంతాపము తెలియచేసేటప్పుడు ఆ వ్యక్తి చేసిన మంచి పనులుకూడా మనం చేయాలనే అభిప్రాయం వెలిబుచ్చారు. దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను ఎందుకంటే మన భారత రాజ్యాంగం గుర్తు అశోకుని ధర్మచక్రం. అశోకుడు ధర్మంగా పరిపాలించాడు కాబట్టి ఆ ధర్మాన్ని మనం నూరుపాళ్ళూ పాటించాలనే ఆదర్శంతో మన భారత ప్రభుత్వంవారు ధర్మచక్రం పెట్టారు. అదే విధంగా యిక్కడ నైజాము నవాబుగారి ఆత్మ శాంతి కోసం మనం సంతాప తీర్మానం చేస్తున్నాము అంటే ఆయన చేసిన కొన్ని మంచి పనులు మనంకూడా చేసినప్పుడే ఆ తీర్మానంయొక్క విలువ వుంటుందని నా ఉద్దేశం. నా ముందు మాట్లాడిన సభ్యులు ఆయన ఎంతో సంపన్న గృహంలో పుట్టి చాలా నిరాడంబర జీవితం గడిపారని చెప్పారు. కాని ప్రస్తుత పరిపాలనలో జరిగేటటువంటిది ఏమిటి ? పేద కుటుంబంలో పుట్టి లక్షాధికారులు, కోటీశ్వరులు అవుతున్నారు. అటువంటి పనిని చేసినప్పుడే ఆయన ఆశయం నెరవేరుతుందని ఈ తీర్మానం విలువ వుంటుందని నా ఉద్దేశం. ప్రస్తుత పరిపాలనలో ఏమీలేనటువంటివారు కోటీశ్వరులు అవుతున్నారంటే ఆయనయొక్క జీవితమునకు ప్రస్తుత పరిపాలన విరుద్ధంగా వుంది కాబట్టి అది జరుగకుండా చేసినప్పుడే ఆయన జీవితం యొక్క ఆశయం నెరవేరుతుందని మనవి చేస్తున్నాను. వారు చేసిన మంచిపనులను మనం సక్రమంగా చేసినప్పుడే ఈ తీర్మానం విలువ వుంటుందని కూడా మనవి చేస్తున్నాను, నాకు ఈ అవకాశం యిచ్చినందుకు చాలా సంతోషిస్తూ వారి కుటుంబానికి భగవంతుడు మేలు చేయాలని కోరుతున్నాను.

شری ٹی ۔ انجیا ( مشیرآباد ) :۔ صدر صاحب ۔ چیف منسٹر صاحب نے جو قرارداد تعزیت پیش کی ہے اسکی تائید کرتے ہوئے میں آپ کے سامنے یہ بتانا چاہتا ہوں کہ میں صرفخاص امپلائز یونین کا صدر ہوں اور مجھے وہاں کے ملازمین کی ہڑتال کے ضمن میں حالات کو قریب سے دیکھنے کا موقع ملا ہے میں نے دیکھا ہے حضور نظام اپنے ملازمین کے لئے جو وہاں رہتے ہیں انہیں مکانات تک دلوائے ہیں ۔ ہم نے وہ زمانہ بھی دیکھا ہے جب یہاں مزدور تحریک چل رہی تھی اور وہ شخصی حکومت کا دور تھا اوس زمانے میں بھی مزدوروں کے مسائل کو حل کرنے میں حضور نظام نے کافی دلچسپی لی اور کوئی کارخانہ بند ہونے نہ پایا شاید اور کسی حکومت یا دور کی بات ہوتی تو مزدوروں کو نکال دیا جاتا ۔ ہر وقت یہ کوشش کی جاتی تھی کہ کنسیلیشن (conciliation) اور آربٹریشن (arbitration) کے ذریعہ مزدور مسائل کو حل کیا جائے اور مینیجمنٹ کو ٹھیک کیا جائے آج ہمیں یہ دیکھنا ہے کہ جو ملازمین صرفخاص نکالے جانے والے ہیں (اور میں چیف منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں) انہیں نہ نکالا جائے ۔ میں حال ہی میں وہاں کے عہدہداروں سے ملا ہوں ۔ انہوں نے بتلایا کہ ہم نے سب کو نوٹس دیا ہے بشمول خود تارا پور والا صاحب ۔ خود تارا پور والا صاحب نے یہ کہا ۔ ہم جانتے ہیں کہ پولیس ایکشن کے بعد کافی لوگ بیروزگار ہوگئے ۔ اسکے بعد آج بھی لوگ بیروزگار ہورہے ہیں اسلئے میں حکومت سے یہ اپیل کرونگا کہ ان ملازمین کو جہاں کہیں بھی کام سکھایا جاسکتا ہے سرکاری رقم سے ٹریننگ دیکر انہیں کام پر لگایا جائے یہ چودہ ہزار خاندان بڑے خاندان ہیں ۔ حضور نظام نے جو کچھ کیا ہے حیدرآباد کی حکومت کے لئے اور تلنگانہ کے لئے کافی خدمت انہوں نے کی ہے اور کافی غریبوں کو فائدہ ہوا ہے ۔ کافی لوگ نظامس ٹرسٹ اب بھی وظیفے پاتے ہیں ۔ ہندوستان پانچسو سے زیادہ رجواڑوں کو ہم نے دیکھا ہے کسی نے اس طرح غریبوں کے لئے ٹرسٹ بنا کر وظائف نہیں دیئے جس طرح یہاں دیئے جارہے ہیں ۔ کسی بادشاہ نے یا راجہ نے ایسی خدمت نہیں کی ہے انہوں نے عوام کے دلوں کو موہ لیا تھا ۔ وہ کہتے تھے کہ ہندو مسلمان دونوں آنکھیں ہیں ۔ فرقہ پرست لوگ اس زمانے میں بہت کچھ کہتے ہیں مگر انکے دل میں کوئی فرقہ پرستی نہ تھی ۔ وہ انسان کے ناتے ملک کی اور ریاست کی خدمت کرتے رہے ۔ اسی طرح ہمیں توقع ہے کہ چیف منسٹر صاحب انکے ملازمین کی حفاظت کرینگے ۔ انہیں بیروزگاری سے

بچائیں گے - چودہ ہزار خاندان معمولی نہیں ہوتے - نظام کی دلی تمنا تھی کہ انکے خانہ زاد اور ملازمین کو زندہ رکھیں پرورش کریں اسلئے امید ہے کہ چیف منسٹر صاحب انکی دیکھ بھال کرینگے - اتنا کہتے ہوئے میں رزولیوشن کی تائید کرتا ہوں -

శ్రీ ఎ. రామస్వామి (వికారాబాద్):— అధ్యక్ష మహాశయా! నైజాము ప్రభువు ఆత్మశాంతికి ప్రవేశ పెట్టినటువంటి తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. వారు వారి జీవితంలో వారి తండ్రి కాలంలో చేయనటువంటి మంచి పనులు చేశారు. ఇప్పుడు ప్రత్యక్షంగా మనం చూస్తున్నటువంటి బిల్డింగులు అన్నీ వారి అనుగ్రహంవల్లనే వచ్చినవి. ప్రస్తుతం వున్నటువంటి అసెంబ్లీ వారివల్లనే యేర్పాటుచేయబడింది. హరిజనుల విషయంలో వారు చేసినటువంటి గొప్పకార్యం ఏమిటి అంటే పూర్వం హైదరాబాదులో పడిపోయిన జాతుల స్త్రీలను వ్యభిచారులుగా చేసేవారు, అట్టిసమయంలో మేము నైజామునవాబుకు మొరపెట్టుకోగా వారు తక్షణమే ఫర్మానా జారీచేశారు. యిప్పుడు వున్నటువంటి వారు వివాహం చేసుకోవాలి ఒకవేళ వివాహం చేసుకోని వారు నైజాం State నుంచి బయటకు పంపించబడుదురు అని ఆజ్ఞాపించారు, అది మొదట యిక్కడ పెద్ద reform జరుగుతూ వచ్చింది. 1866–67 వ సంవత్సరంలో యిక్కడ ప్రప్రథమంగా నైజాము నవాబుగారు మున్సిపాలిటీని యేర్పాటుచేశారు. ఆ మున్సిపల్ Corporation కు నన్నుకూడా ఒక మెంబరుగా తీసుకున్నారు. అట్టి సమయంలో బ్రిటిషు ప్రభుత్వము వాసన, పాకిస్తాన్ యొక్క వాసన యిక్కడ నైజాములోకి ప్రవేశింప చేయడానికి, నైజాము గారిని చిక్కులపాలు చేయడానికి మొదలు పెట్టారు. ఆయన హిందూ మహమ్మదీయులు నాకు రెండు కళ్ళు, ఏ కంటిలో వేలు పెట్టినా నాకు నొప్పి కల్గుతుంది అనే వారు. అటువంటి పవిత్రమైన భావం కల్గినటువంటివారు ఆయన. ఆయనకు బయటనుంచి ఎక్కువ ప్రోత్సాహం జరిగే సమయంలో నేను ఒక open letter to Nizam వ్రాశాను. సెంటరు నుంచి యిస్తున్న 14 points ను మీరు అంగీకరించండి అని నేను నైజాం ప్రభువుకు వ్రాశాను. అంగీకరించినట్లయితే మీ వంశము ఇంకా నిలిచి వుంటుంది. దాని క్రింద మేము పుట్టి పెరిగినటువంటి వాళ్లము, మాకు అభిమానం ఉన్నది. కాబట్టి దానిని మీరు రక్షించుకోండి. కాని మీకు సలహా ఇచ్చేటటువంటి మంత్రివర్గము, ఇతర propagandists మిమ్మల్లను ప్రోత్సాహము చేస్తున్నారు. ఢిల్లీ ప్రభుత్వాన్ని మనము స్వాధీనము చేసుకొంటాము అనేటటువంటి ఉత్సాహముతో ఉన్నారు. ఆ కాలములో కొంత ammunition కూడా supply చేయబడింది. అట్టి సమయంలో ఒకప్పుడు ... ఇప్పుడు మహమ్మదీయులు ఔరంగ్ జేబ్‌ను జ్ఞాపకం చేసుకొంటున్నారు. హిందువులు శివాజీని జ్ఞాపకం చేసుకొంటున్నారు. ప్రభూ, ఆ నాడు ఔరంగ్ జేబ్ కాలములో శివాజీ పుట్టినప్పుడు మీ చక్రవర్తిత్వం పోయింది. ఇప్పుడు మీరు శివాజీని, మరి ఔరంగ్ జేబ్ ను జ్ఞాపకం చేస్తున్నారు మీ వంశం

పడిపోతుంది. కాబట్టి మీరు దీనిని రక్షించుకోండి, ప్రభూ, ఎందుకంటె మీ పథకము క్రింద పుట్టి జీవనం చేస్తున్న మాకు అభిమానంఉన్నది. మీరు పవిత్రమైన కార్యాలు చేస్తున్నారు. కాబట్టి మీ సలహాదార్లయొక్క సలహా వినకండి. ఆ భారత ప్రభుత్వము నుంచి వచ్చే వాసనలో మీరు పడకండి అని వారికి open letter వ్రాశాను. ఆ మహానీయుడు దానికి చాలా feel చేశాడు. కాని రజాకార్ల time లో నన్ను హత్యచేయడానికి ప్రయత్నం చేశారు. భగవంతుడు రక్షించాడు. అప్పుడు నా ఇల్లు దోపిడి చేయబడింది. నేను ఆ పాత చరిత్ర అంతా చెప్పవలసిన అవసరంలేదు. ముఖ్యాంశము ఏమిటంటె, నేను వారికి ఈ విధంగా వ్రాసినప్పుడు అదే మరి ఈ రాజ్యం నేను ఏవిధంగా వ్రాసినానో చూడు. మరి ఈ విధంగా మార్పు వస్తుంది. మనకు ఈ State దక్కదు State పోతుంది. మళ్లీ మీరు వీళ్ల సలహా వినకండి. State మీచేతిలో ఉండదు కాబట్టి మీసికా, మీ జావుటా ఇదంతా నిలుస్తుంది, ఆ తరువాత, పటేలుగారు వచ్చిన తరువాత Police Action అయినప్పుడు, మళ్లీ ఈ దాసుడే మరి నైజాము దగ్గర, వారు రాజ ప్రముఖ్ అయితే, నేను వారి దగ్గర ప్రమాణ పత్రము తీసుకోవలసివచ్చింది. అప్పుడు నేను వారికి జ్ఞాపకం వచ్చాను. వీరు అరిగి రామస్వామి, నాకు open letter వ్రాసినవారు అనేది వారికి జ్ఞాపకం వచ్చి five minutes stun అయిచూచాడు, వీడే కదా వ్రాశాడు ఈ letter అని, కాబట్టి తురకలు, మహమ్మదీయులు, హిందువులు అనేటటువంటి కళంకము ఆ ప్రభువు యొక్క హృదయంలో లేకుండెను. అందరికి reforms చేయవలసిందే, అందరిని అభివృద్ధి చేయవలసిందే, వారి తండ్రి కాలములో కానటువంటి పనులు మహాకార్యాలు ఆ మహానీయుడు ఎన్నోచేశాడు. కాబట్టి నేను ఎక్కువగా విషయాలు చెప్పక, వారి ఆత్మ శాంతి కొరకు మన Cheif Ministerగారు ప్రవేశపెట్టినటువంటి resolutionను మనస్ఫూర్తిగా బలపరుస్తూ విరమించు కొంటున్నాను.

శ్రీ వి. రామరావు (సికిందరాబాద్ – కాంటోన్‌మెంట్) :— అధ్యక్షా, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ సంతాప తీర్మానాన్ని నేను త్రికరణశుద్ధిగా బలపరుస్తున్నాను. నిజముగా మన కీర్తిశేషులైనటువంటి నైజాము క్రిందటి ఈ హైదరాబాద్ రాష్ట్రంలో హరిజనులకు చేసినటువంటి సేవ అద్భుతమైనది. ఇదివరకే మన మిత్రులు అరిగె రామస్వామిగారు కొన్నో గొప్పో వారిని గురించి చెప్పారు. హరిజనులకు ఈనాడు మన కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్ని ప్రత్యేకమైనటువంటి హక్కులు ఇచ్చిందో, ఆ హక్కులన్నీ కూడా వారు వారి regimeలో తీసుకువచ్చినారు. Removal of untouchabiltyగాని, house sitesగాని, cultivation of landsగాని, హరిజనులకు ప్రత్యేకమైనటువంటి servicesగాని, ఇవన్నీ కూడా నైజాము యొక్క regimeలో ప్రత్యేకముగా లేబడినటువంటివి. నైజామువారి కాలములో One crore Scheduled Castes Fund అనేది ప్రత్యేకంగా హరిజనులైన

బాల బాలికల విద్యాభ్యాసం కొరకు, scholarships కొరకు తీసుకురాబడింది. అప్పుడు హైదరాబాద్ గవర్నమెంటులో కోటి రూపాయలు ఏదైతే కేవలం వారి education కొరకు ఇవ్వబడిందో, అంతే డబ్బు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము ఖర్చుపెడుతున్నది గాని అంతకంటె ఎక్కువ డబ్బు ఖర్చు పెడుతున్నట్లు ఎక్కడ కన్పించడంలేదు. ఎందుకంటె, అప్పుడు Primary School'sలో చదువుతున్నటువంటి బాలబాలికలకు సంవత్సరానికి 50 రూపాయల ప్రకారం ఇచ్చే వారు కాని ఇప్పుడు 5 రూపాయలు కూడా ఇవ్వడంలేదు. వారికి ఎందుకిచ్చేవారు అంటె, పల్లెటూళ్లలో ఈ హరిజన బాల బాలికలు చిన్నతనంనుండే కిరిజనులయొక్క పశువుల వెంట పోతూ ఉంటారు. చదువుసాములేకుండా Schoolsకు పోకుండా, అటువంటి వారిని Schoolsకు పంపి వారు విద్యావంతులు అగుటకుగాను, వారిని ప్రోత్సహించుటకై వారికి ఒక జీతం రూపకంగా ఉండాలని ఆ నాడు ఆలోచించి ఆవిధంగా ఏర్పాటు చేశారు. తిరిగి కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తరువాత అలాంటి scholarships పోవడం జరిగింది. అందుకొరకే పల్లెటూళ్లలో హరిజన బాల బాలికలు ఈ నాడు schoolsలో చదవడంలేదు. నైజాము ప్రభుత్వములో ఎంత మంది అయితే Scheduled castes directగా Commissioned Officers కాగలిగారో, వారు ఈ నాడు Indian Armyలో Majors అయినారు. ప్రత్యేకముగా నైజాము హరిజనులకు ఒక పేరు ఇచ్చినారు. ఏమిటంటె; "దేడ్—జమీన్‌కా పేడ్, ఆస్మాన్‌కా తారా నైజాంకా ప్యారా" అని, గాంధీజీ ఎట్లయితే హరిజనులు అనే పేరు ఇచ్చారో, నైజాము కూడా ఈ పడిపోయినటువంటి జాతిని, "జమీన్‌కా పేడ్" అంటె భూమి యొక్క వృందు, "ఆస్మాన్‌కా తారా" అని ఈ ప్రకారంగా పలకరించిన మృదువైన పేరు ఈ జాతికి ఇచ్చారు.

.... .... .... ....

.... .... .... ....

నిజంగా, హరిజనులు బాగుపడకుండా, హరిజనులుపైకి రాకుండా అడుగడుగునా గిరిజనులే ఉంటున్నారు గాని, ఇంకా హరిజనులు పల్లెటూళ్లలోనే ఉంటున్నారు అని నా అభిప్రాయము. నిజంగా నైజాము తన యొక్క రాజ్యంలో, హరిజనులు బాగుపడడానికి ప్రత్యేకమైనటువంటి హక్కులు వారికి ఇచ్చినప్పటికీ, దానికి సంబంధించి ఎన్నో ఉత్తరవులు పంపించినప్పటికీ, పల్లెటూళ్లలో ఉన్నటువంటి పటేలు పట్వారీలు వాళ్లనుపైకి రానీయకుండా వాళ్లపైన ఎంతో జులుము నాటి నుండి నేటి వరకు చేస్తూనె ఉన్నారు. నిజంగా ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వము ఏదో వచ్చి ప్రజాస్వామ్యముగా మారి ప్రజా ప్రభుత్వంగా మారి ఈ జాతిని బాగుచేయడానికి కొంత ప్రయత్నం చేస్తున్నారు.

.... .... .... ...

* * * Expunged as ordered by the Chair.

.... .... మొన్న రాజకోటలో జరిగినటువంటిది మీరు పత్రికల ద్వారా విని ఉండవచ్చును. అక్కడ ఏదో ఒక బావినిత్రవ్వి అక్కడ హరిజనులందరు కూడా నీళ్లు త్రాగవచ్చునని ప్రభుత్వము ఏర్పాటు చేశారు. ఆ బావిలో హరిజనులు త్రాగడం మొదలు పెట్టిన తరువాత గిరిజనులు అందులో చనిపోయి నటువంటి పాములు, కుక్కలు, ఇతర జంతువులు ఆ నీళ్లలో వేయడం ఆ విధంగా ఆ నీళ్లను ఎవరూ త్రాగలేకపోవడం జరిగింది. ఈ విధంగా వారికి బాధ కలిగించడం దేశం మొత్తం మీద జరుగుతున్నది. నిజంగా అన్ని జాతులు బాగుపడాలంటె classless Society కావాలంటె, నైజాము ఆనాడు చేసినటువంటి చట్టాలు ఎన్నో ఉన్నాయి, classless Societyకి సంబంధించినటు వంటివి, కాబట్టి, నిజంగా నైజాము హరిజనులకు చేసినటువంటి సేవ ఎప్పటికి కూడా మరువరానిది. ఎక్కడైనాగాని హరిజనుల సమస్య వస్తే, వాళ్లకు ప్రత్యేకమైనటువంటి హక్కులు అప్పటికప్పుడే immediateగా ఇచ్చి వాళ్ల problems solve చేయాలని ఆ ప్రకారంగా నైజాము ప్రభుత్వము నుండి ఒక ప్రత్యేకమైన ఉత్తరువు ఉన్నది. నైజాం కాలంలో హరిజన మినిష్టరును నియమించేటప్పుడు నైజాం ఆయనను what is your father అని అడిగితె ఆయన my father is syce అని సమాధానం చెప్పగా నైజాం చాలా సంతోషించాడు ఆడెలిగేషన్‌లో నేను వున్నాను. నువ్వు వున్నది వున్నట్లు చెప్పావు కనుక నీకు మినిష్ట్రి ఇస్తున్నానని ఆయన చెప్పారు. ఆయన పేరు బి. ఎస్. వెంకట్రావు.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం):— కండోలెన్స్ గురించి జరుగుతున్న ప్రసంగంలో కాంట్రవర్షియల్ పాయింట్స్ వచ్చాయి.

It is a matter of controversy; we have to reply for that. He has to withdraw that.

మిస్టర్ స్పీకర్ :—వారేమి చెప్పారో నేను వినలేదు.

శ్రీ పి. సుబ్బయ్య :— .... ....

... .... .... ....

శ్రీ వి. రామారావు :—Police Action అయి నైజాం ప్రభుత్వం పడిపోయిన తరువాత స్పెషల్ పోలీసు కమీషనర్ గా నంజప్ప వచ్చారు. అప్పుడు నేను తెలంగాణా ప్రాంతం అంతా పర్యటించాను. .... ....

.... .... నేను పర్యటించినప్పుడు నాతోపాటు ఇప్పుడు కేంద్రంలోనే డెప్యూటీమంత్రి ముత్యాలరావుకూడ వున్నారు. యింకా ఇద్దరు ముగ్గురు హరిజనులు వున్నారు. ఆ సంగతి నేను చెప్పాను.

* * * Expunged as ordered by the Chair.

శ్రీ టి. నాగిరెడ్డి:—point of order Sir. ఏదో వారు ఇష్టం వచ్చింది మాట్లాడుతున్నారు. ఈ దినం పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేయటం ఎందుకని ఊరుకొన్నాను. అయినా వారు యింకా మాట్లాడుతుంటే.....................
He must have a sense of responsibility to stop what he has been speaking. But he is proceeding with the same. He should not be allowed to coninue and he should be stopped.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:—రామారావుగారు, ఇంకేదైనా చర్చ సందర్భంలో మాట్లాడవచ్చు కాని ఇప్పుడు అనవసరం.

శ్రీ టి. నాగిరెడ్డి:—Sense of respons bilty వుంటే ఇట్లా సమయం సందర్భం లేకుండా మాట్లాడరు. ఆ responsibility లేనప్పుడే ఇట్లా జరుగుతుంది.

Mr. Speaker:—gam poing to expunge it from the records.

శ్రీ వి. రామారావు:—నైజాం ప్రభుత్వం తన హయాంలో హరిజనులకు చేసిన సేవ అద్భుతమని మనవి చేస్తున్నాను. నైజాం చేయవలసిన పనులు అనేకం ఇంకా మిగిలి వున్నాయి. వాటిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి పూర్తి చేయాలని, హరిజన జాతిని ఇతర జాతులవారి level లో కి తీసుకురావాలని కోరతున్నాను.

శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి (లక్కిరెడ్డిపల్లి):—అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. నైజాం నవాబు గురించి పలువురు మాట్లాడారు. కొంతమంది విమర్శించటంకూడా జరిగింది. ఆయన కాలంలో అక్కడక్కడా కొన్ని unplesent సంఘటనలు జరిగినప్పటికీ వాటికి పూర్తిగా ఆయనే కారకుడు కాదని మనవిచేస్తున్నాను ఆయన ఉద్భవించిన సంస్కృతి, ఆయన ఉద్భవించిన కుటుంబము కారణమని చెప్పటానికి నాకు సందేహంలేదు. ఆయన జీవితంలో మనం గమనించవలసిన విషయాలు రెండు వున్నాయి. ప్రపంచంలో ఆయన కోటీశ్వరుడు. అయినప్పటికీ ఆడంబరాలు, లాంఛనాలు, భోగాలు లేకుండా simple గా జీవించటం ఒకటి. దానివల్ల తన పూర్వీకుల వల్ల చితికిపోయిన ఆర్థిక పరిస్థితిని ఆయన మెరుగు పర్చివుంటాడు. మొరార్జిదేశాయ్‌గారు చెప్పినట్లు మన దేశ ఆర్థిక వ్యవస్థ చితికిపోయిన ఈ రోజుల్లో మనం ఆయనవల్ల నేర్చుకోవలసింది నిరాడంబరత్వం. శాసన సభ్యులే కాకుండా అన్ని శాఖలలోని మంత్రులు కూడా వారి జీవితం నుండి నేర్చుకోవలసింది simple living. వారి స్మృతికి వారు కట్టించిన ఎన్నో భవనాలు, విద్యా సంస్థలు, ప్రాజెక్టులు ఎన్నో వున్నాయి. మనం ఇప్పుడున్న ఈ శాసన సభా భవనం వారి స్మారకానికి చిహ్నం. ఈ భవనాలన్నీ వారి చిహ్నాలుగా శాశ్వతంగా నిలిచి వుంటాయి. వారి కుటుంబానికి నా సానుభూతి తెలియచేస్తూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ మాతె వెంకటనారాయణ (ఏలూరు):—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో భగవద్గీతలో చెప్పిన విషయం జ్ఞాపకం వస్తున్నది. పుట్టిన ప్రతి మనిషి చనిపో వలసిందే. అయితే శాశ్వతంగా నిలిచేది ఆ మనిషి చేసే మంచి పనులు మాత్రమే. ఇది గుర్తులో వుంచుకొంటే నైజాం నవాబు చేసిన ఘన కార్యాలు యావత్తూ చరిత్రలో నిలిచిపోయేవే. ఆయన హైదరాబాదులో నిర్మించిన శాసన సభా భవనం, హాస్పిటల్స్, విద్యాలయాలు ఆయనకు ప్రతిబింబంగా శాశ్వతంగా వుంటాయి. హిందూమతానికి మరొక మతానికి ఎలాంటి వైషమ్యాలు లేకుండా ఎంతో సామరస్యంతో రాజ్యం చేశారు ఆయన మహమ్మదీయ మతస్థుడైనప్పటికీ భద్రాచలంలో శ్రీరామనవమికి ఏనుగంబారిపై తలంబ్రాల బియ్యం పంపేవారు, ఏనాడో వారి తాత ముత్తాతలు సృష్టించిన ఆచారాన్ని ఈ నాటివరకు ఆచరిస్తున్నారంటే హిందూమతం పట్ల వారికి వున్న అభిమానం ఎంతో అర్థమవుతుంది. హిందూమతంపట్ల వారికున్న అభిమానం, ఆదరణ ఎంతో ప్రశంసనీయమని మనవిచేస్తున్నాను.

స్వరాజ్యం వచ్చిన వెంటనే 664 సంస్థానాలను సర్దార్ పటేల్ నాయకత్వాన కాంగ్రెసు ప్రభుత్వం స్వాధీనం చేసుకొనే time లో భారతదేశంలో రెండే రెండు సంస్థానాలు ఎదురుతిరిగినాయి. అందులో నైజాము నవాబు ఒకరు అని చరిత్ర చెపుతున్నది. దానికి కూడా కారణం నైజాం నవాబు కాదు. నవాబుగారి ముఖ్యులైన సలహాదారు కాశింరజ్వీగారు, ఇత్తెహాదుల్ ముస్లిమీన్ నాయకులు అని చరిత్ర కూడా చెప్తున్నది. పోలీసు చర్య జరిగిన తరువాత మనం పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి స్వాధీనం కావాలి. తిరిగి మళ్ళీ దేనితోనే విలీనం కావాలని వారే సలహా చెప్పి ఆ విధంగా చేశారని చరిత్ర చెపుతున్నది. అట్లాంటి మహనీయుడు చనిపోయినారు. వారు చేసిన ఘన కార్యాలను, సద్భావాన్ని మనం దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉన్నది. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా బలపరుస్తూ వారి కుటుంబానికి నా సానుభూతి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. సుబ్బుస్వామి (సత్యవేడు):—అధ్యక్షా, ఈ నాడు ఆ మహాపురుషుని కోల్పోయినట్లు వారు చనిపోయినందుకు సంతాపం వెలిబుచ్చడానికి నూతన చీఫ్ మినిస్టర్ గారు ప్రతి పాదించిన ప్రతి పాదనకు మా పార్టీ నాయకులైన బ్రహ్మయ్య గారితోపాటు నేను బలపరుస్తున్నాను. మూడుకోట్ల ఆంధ్రులు ఈ నాడు నైజాం నవాబుగారి మరణానికి సంతాపం వెలిబుచ్చుతున్నారు అంటే వారి యందు వుండే గౌరవభావం వల్లనే ఆవిధంగా చేస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు కఠోర నిరశన వ్రతం పూని అసువులు అర్పించిన పొట్టి శ్రీరాములుగారికి మొట్టమొదట మన శాసన సభ ప్రాంగణంలోనే తొలి రోజునే శ్రద్ధాంజలి ఘటించిన రీతిని తలపింపజేస్తున్నది. ఈ సమయంలోనైనా వారిని స్మరించుకుంటూ నాడి

యిద్దరికి కలిసి శ్రద్ధాంజలి ఘటించేందుకు సభ అంతా రెండు నిముషాలపాటు శ్రద్ధగా నిల్చుని దైవ ప్రార్థన చేయడానికి అధ్యక్షులవారు అనుమతి యివ్వవలెనని కోరుతున్నాను. ఈ ప్రతి పాదనతో నేనుకూడ ఏకీభవిస్తున్నాను.

శ్రీ సి. జంగారెడ్డి (పరకాల) :—అధ్యక్షా, నైజాం నవాబు మరణం పట్ల మన సభానాయకులు ప్రతిపాదించిన తీర్మానంతో నేను ఏకీభవిస్తున్నాను. 1946 కంటె పూర్వం ఆయన నాయకత్వం క్రింద, ఆయనకు చేదోడు వాదోడుగా ఉన్నటువంటి లాయకలీ ఖాసింరజ్వీలు చేసిన చర్యల ఫలితంగా వారు చేసిన మంచి పనులన్నీ మసి పూసిన మారిరిగా తయారై పోయినాయి. అని చెప్పడానికి ఏ మాత్రం సంకోచం లేదు. నైజాం యొక్క పరిపాలన లేక వారి యొక్క మంచి పనులు ఈ భాగ్యనగరం వరకే, హైదరాబాద్ వరకే పరిమితం అయి పోయినాయి. అని చెప్పడానికి నేను ఏ మాత్రం సంకోచించను. పల్లె ప్రజల బాగోగులగురించి వారి ఏ పరిస్థితులలోను ఆలోచించినట్లు లేదు. కేవలం ముఖ్యమైన పట్టణాలను గురించే ఆలోచించినారు. కేవలం పట్టణాలలో చేసిన పనులను చూచి ఈ నాడు శాసన సభలో కూర్చున్న సభ్యులు ఎందుకు ఈ విధంగా మాట్లాడుతున్నారు. మొత్తం తెలంగాణ ప్రాంతం ప్రజలు అనుభవించిన కష్టాలు, గాథలు, లాయకలీ, ఖాసింరజ్వీల యొక్క దుష్పరిపాలన గురించి ఎక్కడ వడితే అక్కడ పాటలు కూడ రచించి చూపెట్టారు. భాగ్యనగరం వచ్చిన తరువాత, భాగ్య నగరం కట్టడాలు చూసిన తరువాత శాసన సభ్యులందరికీ పల్లె టూళ్ళలో కూడ బాగా ఘనకార్యాలు చేసి ఉండవచ్చునని వీరిని మరిపించినందుకు వారికి సంతాపం వెలిబుచ్చుతున్నాను. విశాలాంధ్ర ఏర్పడుటకు కూడ వారే కారణం అని భావిస్తాను. ఈ కట్టడాలు లేకపోయినట్లయితే, హై కోర్టు భవనం అసెంబ్లీ భవనం, హాస్పటల్ భవనం లేకపోయినట్లతే గుంటూరులోనో, విజయవాడలోనో రాజధాని ఏర్పడేది. రాజధాని యిక్కడ ఏర్పడడానికి అదే కారణం. శ్రీకాకుళంనుంచి ఎంతో దూరం ఉన్నది. చిత్తూరు నుంచి ఎంతో దూరం ఉన్నప్పటికీ మారుమూలలో ఈ రాజధాని ఏర్పడడానికి వారి యొక్క కట్టడాలే కారణం అని నేను నమ్ముతున్నాను. విశాలాంధ్ర agitation జరిగి నప్పుడు ప్రత్యేక తెలంగాణ కావాలని agitation చేసిన వాళ్ళల్లో నేను ఒకడిని. అప్పుడు దానికి ఏమి చెప్పారంటే—రాజధాని హైదరాబాదే ఉంటుందీ ఇక్కడ Buildings ఉన్నాయి. High Court ఉన్నది. కాబట్టి గుంటూరు, విజయవాడలో లాగా ఉండదు. మూడు సంవత్సరాలు కర్నూలు రాజధానిగా ఉన్నది. కాబట్టి అక్కడ కట్టిన వాటిని అక్కడి వాటికే ఉపయోగిస్తాము. మీరు ఒప్పుకోవాలి అని ముఖ్యమంత్రులు. అప్పుడు విశాలాంధ్రకు కృషి చేసిన నాయకులు మాకు ఉద్బోధించిన సందర్భాలు నాకు జ్ఞాపకం వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ చచ్చిపోయినవారిని పొగడడము ఆచారము. తీర్మానాలు పెట్టడము ఆచారము అయింది. కేవలం సంతాపం తెలిపినంత మాత్రాన కాదు. వారి పాటలలో స్వభాషలలోనే కార్యకలాపాలు చేసేవారు. పర్యవసానికి భావను

వారు ప్రవేశపెట్టలేదు. అప్పుడు వ్యవహారిక భాష తెలుగు ఉంటె ఉస్మానియా యూనివర్శిటిలో ఉర్దూను పెట్టారు. దాని వల్ల వారి యొక్క అభిప్రాయం ఏమిటో బైటపడుతున్నది. స్వభాష అంటే రాజుగారు ఏ భాషలో మాట్లాడితే ఆ భాషలో మాకు విద్య నేర్పేవారు. పల్లెటూరి బడిలో తెలుగులో చదివి మేము పట్టణం బడిలోకి వస్తే ఉర్దు medium లో 5 వ తరగతి 6 వ తరగతి చదువుతూ ఉంటే మాకు ఒక్కొక్క మార్కే వస్తూ ఉండేది. ఆ అనుభవం యిప్పుడు నాకు గుర్తుకు వస్తున్నది. వారు కేవలం స్వభాషలో విద్యను అభ్యసింప చేశారు. తనకు ఏ భాష వస్తుందో ప్రజలకు కూడ ఆ భాష రావాలి అన్నారు గాని ప్రజలకు వచ్చిన భాషలో విద్య నేర్పాలనే దృష్టి వారికి లేదని దీనిని బట్టి తెలుస్తున్నది. మన ప్రభుత్వం ఆ విధంగా కాకుండా ప్రజలు ఏ భాష మాట్లాడుతున్నారో ఆ భాషలో విద్యను నేర్పాలి. వ్యవహారిక భాషలో మన విశ్వవిద్యాలయాలలో కూడా విద్యను అభ్యసింప జేసే పద్ధతి ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ వారి యొక్క కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :— గౌరవసభ్యులారా, నైజాంగారి మరణము పట్ల ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానంపై ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులు, యితర గౌరవ సభ్యులు వ్యక్తపరిచిన అభిప్రాయాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను. నైజామ్ గారి జీవిత విశేషాల గురించి స్వయంగా నాకు తెలియదు. పత్రికల ద్వారా, కొంతమంది మిత్రులద్వారా కొంతవరకు వారి జీవిత విశేషాలను తెలుసుకో కలిగినాను. ఆ కాలంలో, స్వతంత్రం రాక ముందు ఉన్నటువంటి సంస్థానాధీశుల జీవితాలతో వీరి జీవితం పోల్చి చూసుకుంటే నైజాముగారు ఆదర్శవంతమైన జీవితము గడిపినారేమో ననిపిస్తుంది. మనకు తెలుసు. ఆ కాలంలో చాల మంది సంస్థానాధీశులు వినోదాలలో విలాసాలలో గుఱ్ఱపు పందెములలో అయితేనేమి పోలో అయితే ఏమి. యితర దేశాలలో వారి కాలం అంతా గడుపుతూ ఉండేవారు. వారు సంస్థానాలను పూర్తిగా neglect చేసి, వాటియొక్క అభివృద్ధికి ఏ మాత్రం పాటుపడకుండా వచ్చిన ఆదాయం అంతా విలాసాలక్రిందే ఖర్చుపెడుతూ కాలంగడుపుతూ ఉండే విషయం మనకు తెలుసు. నైజామ్‌గారు ఆ విధంగా కాకుండా తమ హయాములో నిరాడంబరముగా జీవితము గడపడమే కాకుండా కొన్ని శాశ్వతమైన. నిర్మాణాత్మకమైన పనులు సాధించారు అంటే— నిజంగా ఆయన సంస్థానము యొక్క అభివృద్ధికి గాను మహత్తరమైన సేవచేశాడు అని మనం భావించవచ్చు. ఆ కాలంలో సంస్థానాధీశులు పాటించిన వాటిని మనం దురాచారాలుగా భావించవచ్చును. కాని అప్పుడు అదంతా కూడా మామూలుగా వారు పాటిస్తూ వచ్చినా స్వయంగా వ్యక్తిగతంగా కూడా ఆయన ధర్మకార్యాలు, సత్కార్యాలు చేస్తూ వచ్చారు. నిజంగా అదంతా కూడా ప్రశంసించవలసిన విషయాలు. వారి మరణం కేవలం మనరాష్ట్రానికేగాక, దేశానికే తీరనిలోటు కలిగిందని భావిస్తున్నాను. భగవానుడు

[illegible]

The question is :

"That this House places on record its deep sense of sorrow at the demise of His Exalted Highness General Asif Jah Nawab Sir Mir Osman Ali Khan Bahadur the Nizam and Ex-Rajpramukh of Hyderabad and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

The motion was adopted unanimously, all the Members standing in silence for two minutes.

Mr. Speaker:— The House now stands adjourned, as a mark of respect to the late Nizam We shall to meet again at 8-30 A. M. on Thursday, the 23rd March, 1967.

The House then adjourned till Half past Eight of the Clock on Thursday, the 23rd March, 1967.